# మహోన్నతుని ప్రేమించే

# విశ్వాసుల సజీవ సాక్ష్యములు



సేకరణ

సిస్టర్ గ్రేస్ విజయ టి. ఎస్. గారు



వెనిగళ్ళ ప్రసాదు, శ్రీమతి అరుణ కుటుంబము



గద్దె భాను, శ్రీమతి శాంతి కుటుంబము

# మహోన్నతుని ప్రేమించు

# విశ్వాసుల

# సజీవ సాక్ష్యములు

# మహోన్నతుని ప్రేమించు  విశ్వాసుల సజీవ సాక్ష్యములు

ప్రథమ ముద్రణ
**నవంబర్ , 2016**

ప్రతులు
**1000 కాపీలు**

రచయిత
**సిస్టర్. గ్రేస్ విజయ**
**విజయవాడ, అమెరికా**

ప్రచురణ
**గ్రేస్ గ్రాఫిక్స్**

వివరములకు :
Email: gantagrace@gmail.com

# విషయసూచిక


| | |
|---|---|
| **మంచి మాట** | **04** |
| **సాక్షుల పరిచయము** | **06** |
| **1. నా జీవితానికి విజయాన్ని అందించిన క్రీస్తు నా ప్రభువు.** | **08** |
| వెనిగళ్ళ ప్రసాద్, న్యూయార్కు | |
| **2. అన్ని పరిస్థితులకు సరిపోయిన రక్షకుడు** | **14** |
| వెనిగళ్ళ అరుణాప్రసాద్, న్యూయార్కు | |
| **3. నా జీవితం ధన్యమైనదని దేవుని స్తుతిస్తున్నాను.** | **23** |
| భాను, అమెరికా, న్యూయార్క్ | |

# మంచి మాట



ప్రభువు నామంలో మీకు శుభములు. దేవ దేవునికి సదా స్తుతి కలుగును గాక!

నా ప్రియ రక్షకుడు ఎన్నిక లేని నన్ను ఎన్నుకొని ఈ పుస్తకములో సేకరించిన గొప్ప విశ్వాసుల సాక్ష్యములను ముద్రించు ధన్యతకై కృతజ్ఞత స్తుతులు చెల్లిస్తున్నాను.

**"ఒకనికి ఆత్మ మూలముగా బుద్ధి వాక్యము మరియు మరియొకనికి ఆత్మననుసరించే జ్ఞాన వాక్యమును..." 1కొరింథీ 12:8**

ఈ రీతిగా కృపావరాల సంపదను ఈ సాక్ష్యములలో నేను గుర్తించాను. సృష్టిలో విభిన్న ఫలాలకు ప్రత్యేకత గల ఆకృతి, రుచులున్నట్లుగా ప్రతి వ్యక్తి వారు పండించిన ఆత్మీయ ఫలాల రుచిని మీరే రుచి చూచి తెలిసికొనగలరని నా ఆకాంక్ష.

భాను, అరుణ, ప్రసాద్ గార్ల జీవిత సాక్ష్యం నన్ను చాలా ప్రభావితం చేసింది. వీరంతా నాకోసం నాతో, నాద్వారా నా యేసు పనిలో సాగిపోగలను

అని చాటి చెప్పు సాక్ష్యాలు. సజీవానుభవాలు ప్రత్యేక ప్రజలు ఏర్పరచుకొన్న యాజక సమూహంలో సభ్యులు గనుక క్రీస్తు సహవాసంలో, సహ విశ్వాసుల ప్రేమలో సంతోషంతో తృప్తితో సదా కీర్తిస్తూ, ప్రతి చోట సాక్షులుగా అన్యప్రాంతమైన అమెరికాలో గొప్ప మాదిరి జీవితం జీవించువారి అనుభవాలు అనుకరణీయాలు వీరికి క్రీస్తే సమస్తము, ఆచరణ క్రైస్తవ్యము ఆవశ్యకత క్షుణ్ణంగా తెలిసినవారు నాకెంతో ఆప్తులు. నా పుస్తకాల ద్వారా వీరితో అమెరికాలో పరిచయం అద్భుత అనుభవం కాగా నా డేవిడ్ రవిబాబును కోల్పోయిన కన్నీటి లోయలో ఓదార్పునిచ్చిన అనురాగ బృందం. వారికి జతగా ఈ మూడు సాక్ష్యాలు సేకరించాను.

సాక్ష్యాలు సేకరించుటలో, ముద్రించుటలో ప్రోత్సాహమిచ్చి కృషి చేసిన దైవజనులు బి.యస్. పాల్ గారి కుమారుడు బి. విజయ్ పాల్ గార్కి, డి.టి.పి, ముద్రణ కొరకు కృషి చేసిన బి. మైకేల్ డేవిడ్‌కు వీరందరికీ నా కృతజ్ఞతలు.

ఈ పుస్తకము అనేక తరాలకు ఆత్మీయ దీవెనలందించి నిత్యత్వంలో సదా జీవించి క్రీస్తులో ఆనందించు ధన్యత ఇవ్వాలని సవినయంగా ప్రార్థిస్తున్నాను.

ప్రభుని సన్నిధి వీరిలో సదా నిలుచుగాక అందరికీ వందనాలు

ప్రభువునందు మీ సహోదరి
**గ్రేస్ విజయ**

# సాక్షుల పరిచయము

ఆత్మీయ జీవితము చిగురించుటకు భక్తుల సహవాసం అత్యవసరము. విగ్రహ పూజలలో లీనమై నిజ దేవుని తెలిసికోలేని ఎందరో లోకాశలలో లీనమై నశించుచుండగా, క్రీస్తు వెదకి రక్షించిన గొప్ప విశ్వాసుల జీవిధ గాథలు. మీకు పరిచయం చేస్తున్నాను.

దేవుని పరిచర్యలో ఒక దీన పాత్రగా నన్ను ఉపయోగించుకొన్న నా రక్షకునికి నా హృదయ పూర్వకమైన కృతజ్ఞతలు ముందుగా సమర్పించుకుంటున్నారు. వీరు క్రీస్తు విశ్వాసులుగా విదేశాలలో సాక్షులుగా జీవించుట అభినందించి దేవుని స్తుతించు గొప్ప తరుణముగా భావిస్తున్నాను.

1. వెనిగండ్ల ప్రసాదు గారు :

నిజమాబాదు జిల్లా వాస్తవ్యులుగా క్రీస్తును ఎరిగినవారై టీచరుగారైన అరుణ గారి తల్లి దగ్గర ఆత్మీయ మేలులు పొందిన ప్రసాదు గారిని దేవుడు దీవించి అమెరికాలో మంచి స్థానములో నిలిపి భార్య అరుణగారి సహచర్యంలో ఎన్నో స్వచ్ఛంధ సేవలకు స్ఫూర్తినిస్తూ సహాకరిస్తూ దైవసేవ కొనసాగిస్తున్నారు. వీరు పుస్తకప్రియులు యు.ఇ.సి.యఫ్.నెట్ అను వెబ్‌సైట్‌లో నా పుస్తకాలను చదివి నాకు పరిచయమయ్యారు. 2010వ సంవత్సరము నా పెద్దబాబు డేవిడ్ రవి కుమార్ అకాల మరణ సమయంలో కుటుంబ సమేతంగా మా దగ్గరకు వచ్చి మా కన్నీరు తుడచిన వారి ప్రేమను మరువలేము. వీరి సాక్ష్యము రెండవ సారి ప్రచురించు ధన్యత లభించినందుకు ఆనందిస్తున్నాను. వీరి నలుగు బిడ్డలను ఆయురారాగ్యాలతో ప్రభువు దీవించి అనేక తలంతులతో అమెరికాలో క్రీస్తు కేంద్రిత కుటుంబంగా జీవించు సాక్ష్యమును గురించి తెలుసుకోగలము.

2. అరుణా ప్రసాదు :

నిజమాబాదులో అన్నయ్య భానుతో అల్లారు ముద్దుగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులైనందున గొప్ప క్రమ శిక్షణ, ఉత్తమ ఆదర్శాలతో ఆశయాలతో పెరిగారు. వీరి కుటుంబం అమెరికాలో న్యూయార్కు సమీపంలో లాంగ్ ఐల్యాండులో స్థిరపడినారు. అరుణ స్నేహితురాలు శాంతి వారి అన్నయ్యకు

భార్యగా వచ్చింది. శాంతి కూడా అరుణ తల్లి ప్రభావం వలన మేలు పొందింది. అరుణ విశ్వాస జీవితము, నిబ్బరము, తన నలుగురి బిడ్డలను భక్తిలో పెంచుకొన్న రీతి గొప్ప దీవెనకరంగా మేలుకరంగా ఉంటుందని నా భావన నన్ను నా కుటీంబీకులలో నా తమ్ముడు బాబు గంటా దంపతులు అమెరికా వచ్చినపుడు వారు చూపిన ఆప్యాయత ఆత్మీయంగా భక్తి జీవితంలో మెళకువలను చర్చించు రీతి అభినందించాలి. అరుణకు నా పరిచర్య పట్ల ప్రేమ మరువలేను. అరున సాక్ష్యము నాకు అతి ప్రీతి పాత్రము గనుక రెండవసారిగా ముద్రించాను.

3. భాను – అమెరికా : 001–516–616–5119

హిందూ సాంప్రదాయాలలో ఉన్న పూర్వీకులకు భిన్నంగా నా తల్లి నిజ రక్షకుని ఆశ్రయించి, భర్తను రక్షించుకున్నారు. ఆమె అచంచల భక్తి ప్రార్థనా జీవితమునకు చెల్లి అరుణకు గొప్ప పునాదిగా నిలిచింది. ఇరువురి కుటుంబాల వలన నేడు అమెరికాలో ఫార్మసీలో వందల మందికి జీవనోపాదిని కలిగిస్తూ విశ్వాసయాత్ర కొనసాగిస్తూ ఆదర్శంగా నిలచియున్నారు. వీరి వివాహ సమయంలో తల్లిదండ్రుల అకాల మరణం కంటనీరు తెప్పిస్తుంది. యెహోవాను స్తుతించుట మంచిది, మహోన్నతుడా నీ నామమును కీర్తించుట మంచిది. అని చాటి చెప్పే భాను జీవితం గొప్ప ప్రేరణ ఇచ్చి అనేకులు అనుసరించు ధన్యత ఇస్తుంది.

# 1. నా జీవితానికి విజయాన్ని అందించిన క్రీస్తు నా ప్రభువు.

వెనిగళ్ళ ప్రసాద్, న్యూయార్కు, అమెరికా

**“ఈ ధర్మశాస్త్రమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన ఆటినన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దానిని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్థిల్ల చేసుకొని చక్కగా ప్రవర్తించెదవు”**
**యెహోషువ 1:7, 8**

ప్రభువైన యేసు నామములో అందరికి శుభములు.



నా పేరు ప్రసాద్. ఆంధ్రప్రదేశ్‌లో నిజామాబాదు ప్రాంతానికి దోనేపుడి నుండి వలసగా బోధన్ సమీపంలో కొప్పర్తి గ్రామములో నా బాల్యం గడిచింది. సమీపంగా ఉన్న గ్రామంలో నా పదవ తరగతి వరకు విధ్యాభ్యాసం గడిచింది. తెలుగు మీడియంలో చదివాను. నాకు 5వ తరగతి నుండి అరుణ అనే క్లాసు మేట్ ఉండేది. అమె అన్నయ్య భాను మా అన్నయ్యకు స్నేహితుడు. మా అమ్మ నాన్నలకు 10 మంది సంతానంలో ఆఖరి కుమారుడుగా అందరి ప్రేమను పొందాను. అరుణ తల్లిదండ్రులు స్కూలు ఉపాధ్యాయులుగా పని చేసేవారు. మా అన్నయ్య స్నేహితుడు సాంబశివ రావు అరుణ తల్లిదండ్రుల వద్ద ప్రైవేటు చదివేవాడు. రాత్రి వేళలో కూడా శ్రద్ధగా పాఠాలు చెబుతూ ఉండే అంకీతభావం గల ఆదర్శమూర్తులు. నా జీవితాన్ని ప్రభావితం చేసిన అపూర్వ దంపతులు. ప్రభువు ఉచిత కృపలో వారే మా అత్త మామలుగా ప్రభువు కృప చూపినందుకై దేవునికి వారికి నిత్యము కృతజ్ఞుడిని. నాకు విద్య అందించిన టీచరు లలిత, వెంకటేశ్వర రావు గారు ఎందరో విధ్యార్థులకు ఆధ్యాత్మిక పరిజ్ఞానాన్ని అందించిన గొప్ప విశ్వాస వీరులు. హైందవ మత సాంప్రదాయాల నుండి క్రీస్తు అనుచరులుగా లలిత టీచరుగారి తల్లి ప్రభువును స్వీయ రక్షకునిగా అంగీకరించి భర్త హిందువుగానే ఉండగా వివాహం జరిగిన తరువాత ఎన్నో శ్రమలు నిందలు భరించి తన భర్తను రక్షణలోనికి తెచ్చుకోగలిగారు.

**“ఓ స్త్రీ నీ భర్తను రక్షించేదవో లేవో నీకేమి తెలియును” 1కొరింథీ 7:16**

లలిత టీచరుగారు వారి భర్తతో ప్రైవేటు చెప్పు విధ్యార్థిగా ఉన్న సాంబ శివరావు నా

అన్నయ్య స్నేహితుడిగా క్రీస్తును పరిచయం చేశారు. నా వయస్సు 10 నుండి 15 సంవత్సరాల వయస్సులో 7 నుండి 10వ తరగతి చదివే రోజులలో బైబిలు పఠనము, ప్రార్థన ధ్యానము ఈ అనుభవాన్నీ గ్రహించుకోగలిగాను. సెలవు దినాలలో లలిత టీచరు గారి ఇంట్లో ప్రార్థనా సమావేశాలు ఇష్టతతో పాల్గొనేవాడిని. అతి జాగ్రత్తతో క్రైస్తవులైన హిందూ కుటీంభీకుల విశ్వాసుల వ్యక్తిగత జీవితంలో గల ప్రశాంతత, ఆనందం యొక్క రహస్యము వీరిలో ఉంది. వీరిని ప్రభావితం చేసిన అద్భుత శక్తి ప్రభావము ఏమై యుంటుందని ఆలోచించాను. వీటికి ఆధారమైన బైబీలు గ్రంథంలో అమూల్య వాక్యాలు, వాక్యమై యున్న క్రీస్తు యొక్క అద్భుత శక్తి అని ఆ చిన్న వయసులో నా హృదయంలో స్థిరంగా అంకురార్పణ కలిగించింది. క్రీస్తు ప్రేమ నన్ను ఆకర్షించింది. వాక్యము ద్వారా నాలో విశ్వాసము అభివృద్ధి కాసాగింది. గతంలో నాస్తికుడిగా ఉన్న నేను 15 సంవత్సరాల వయసు నుండి బైబిలు జ్ఞానంలో ప్రార్దన సహవాసంలో ఆనందాన్ని పొందాను. 1986వ సంవత్సరము సజ్జా బర్నబాసుగారు గుడివాడలో నేడు గొప్ప దైవ సేవ ఆరంభించి, బైబిలు కాలేజి, లలితా అనాధ ఆశ్రమము, నడిపిస్తున్నారు. వారు, భాను అరుణ మేనమామగారు వారి సమీప బంధువగు దైవజనుడు మరనాథ సంఘ వ్యవస్థాపకులు మోజెస్ చౌదరిగారి ప్రార్థనా సమావేశాలలో పాల్గొన్నాను. అప్పటికే 8 నెలలుగా క్రీస్తులో జీవించి నీటి బాప్తిస్మము ద్వారా దేవుని బిడ్డగా మారాను. పాప క్షమాపణ రక్షణ గురించి పూర్తి అవగాహన కలిగిన తరువాత ఈ బాప్తిస్మ అనుభవంలో నూతన శక్తి, ఆనందంతో నా విద్యను కొనసాగించాను బీధర్ అనే కర్ణాటక ప్రాంతంలో ఫార్మసీ విధ్యాభ్యాసం ఆరంభించాను

అరుణ పిన్నిగారు అయిన తీలా కుమారి భర్త నరసింహా రావు గారు జహిరాబాదులో వారి ఇంటిలో ప్రార్థనలు నిర్వహించేవారు. వారు నన్ను ఆత్మీయంగా బలపరిచారు. నేను చదువుకుంటున్న రోజులలో ఇంటిలో సంఘము, కార్యక్రమాలు, బైబిలు స్టడీలు నాకెంతో ఆత్మీయమేలు ఇచ్చాయి. అరుణ అనే నా బాల్య స్నేహితురాలి తల్లిదండ్రులు నాలాంటి వారకి ఆత్మీయ బలానందించు విలువైన ఆధ్యాత్మిక సత్యాలను ఉత్తరాల రూపంలో అందించేవారు. నేటికి బంగారు వస్తువుల వలె భద్రపరచుకొని ఆనందిస్తాను. అరుణ తల్లిగారైన లలితా టీచరుగా సోదరుడు సజ్జా బర్నబాసుగారు వారి సమీప బంధువు మరనాథ సంఘాల అధినేత మోజేస్ చౌదరిగారు నిర్వహించిన ఉజ్జీవ సభల ఫలితంగా సంఘం ఏర్పడి మందిర నిర్మాణము కాగా ఆ స్థలములో బైబిలు కాలేజి ద్వారా అనేక వేల మంది సభ్యులు ఆధ్యాత్మికంగా మేలు పొందుటను బట్టి స్తుతిస్తున్నాము. ప్రతి విశ్వాసికి సరైన సంఘ కాపరిని ఆ ఇద్దరి దైవజనుల ఆధ్వార్యాన నియమించబడుట ద్వారా కోత విస్తారమైన పని వారు చురుగ్గా క్రీస్తు పరిచర్యలో సాగుట ప్రభువు మహా కృపయే.

నేను తొమ్మిది మంది తోబుట్టువులుండగా చివరి వ్యక్తిగా క్రీస్తుగా అంగీకరించుటను చాలా వ్యతిరేఖతలను ఎదుర్కొన్నాను. స్వతహగా నేను మాటకారిని కాదు. చాలా మౌనంగా

ఉండేవాడిని. ఎవరైనా క్రీస్తును గురించి ప్రశ్నించగా తిరిగి సమయోచితముగా చురుగ్గా జవాబులు చెప్పుటకు అసహాయుడనయ్యేవాడిని. స్నేహితులు అపహసించేవారు. నేను క్రమంగా ఆదివారం సంఘ కార్యక్రమంలో పాల్గొని నా విశ్వాసాన్ని అంచనా వేసుకొని ఆత్మీయంగా ఉజ్జీవంగా క్రీస్తు ప్రేమ జ్వాలలతో రగిలే హృదయముతో ఉంటున్నానా లేదా చల్లని స్థితిలో ఉన్నానో సరిచేసుకొనుటకు అలవాటు చేసుకుంటున్నాను. నా చదువు 1989లో ముగించిన వెంటనే సోదరుని ప్రోత్సాహముతో చేరాను.

**అమెరికాలో జీవితం :**

నేను యవ్వనంలోనే క్రీస్తును స్వీకరించగా ఆయన ధర్మశాస్త్రాన్ని శ్రద్ధగా గౌరవించగా నా అభివృద్ధి నేను దేవుని ద్వారా స్పష్టముగా పొందాను. నా క్రైస్తవ అనుభవంలో క్షమకు గొప్ప విలువ ఉందని పాప పరిహారము క్రీస్తు రక్తంద్వారా లభించి అంతరంగంలో దివ్య శాంతి కేవలము క్రీస్తు వలననే లభించునని నేనెరిగిన ప్రాముఖ్యమైన సత్యము. ఆత్మీయ జీవితంలో విలువైన మెళకువలన్నీ లలిత టీచరు ఆమె భర్త సంఘంలో సహవాసం ద్వారా పొందాను. అమెరికాలో నాకు తగిన సహవాసం కొరకు పసుపు జేజిలు తిరిగి వేయగా దగ్గరగా ఉన్న పెంతెకోస్తు సంఘము నన్ను ఆకర్షించింది. 80 సం॥ వయసు గల స్వీడిష్ పాస్టరుగారు వారితో పాటు ఇద్దరు స్త్రీలు పాస్టర్లుగా ఆ సంఘాన్ని ఎంతో ఉజ్జీవంతో నడిపించేవారు. ఆ సంఘం 19 సంవత్సరాలుగా అసెబ్లీస్ ఆఫ్ గాడ్ చర్చి నిర్వాహణలో నుండగా అద్భుతంగా క్రీస్తు ప్రేమలో సాగిపోయాను. ఆ రోజులలో రవి జకర్యా గారి టి.వి. ప్రసంగాలు నన్ను అత్యధికంగా ఆకర్షించాయి. స్వచ్ఛతతో నిండిన వాక్య ధ్యానాలు సూటిగా నా హృదయాన్ని తాకాయి. ఆ రోజులలో ఆంధ్ర ప్రదేశ్‌లో ఉజ్జీవ జ్వాలలు రగిలించే యేవత క్రీస్తును ప్రేమిస్తూ ఎవాజిలికల్ యునియన్ అనే పేరున్న వివిధ ప్రార్థన వాక్య పరిచర్యల కార్యక్రమాలు ముమ్మరంగా సమర్థవంతంగా సాగాయి. నేను ఆంధ్ర ప్రదేశ్ వెళ్ళినపుడు కొందరు మంచి క్రీస్తు విశ్వాసుల సహవాసం లభించింది. కేవలము వారి స్నేహ బలముతో సాక్ష్యమిచ్చుటకు సాహసం చేయగలిగాను. దేవుని అపార ప్రేమ నన్ను బలపరచి నిలువబెట్టి పేతురు నాకు అందించిన ధైర్యాన్ని ప్రసాదించింది.

**వివాహ అనుభవం :**

నా కుటుంబంలో 10 మంది సంతానంలో ఆఖరి వాడి వివాహము హందూ పద్ధతిలోనే జరగాలని మా తల్లిదండ్రులు ఆశయము కాగా, నేను ఒక క్రైస్తవ విశ్వాసిని మాత్రమే వివాహం చేసుకోదలిచాను. నేను ఆంధ్రప్రదేశ్ చేరి పెండ్లి చేసుకోదలచిన రోజుల్లో దైవ సంకల్పమును బట్టి నన్ను ఆప్యాంగా క్రీస్తు విశ్వాసిగా మార్చుటకు పునాదిగా నిలచిన లలిత టీచరుగారి అమ్మాయి అరుణ చిన్న నాటి స్నేహితురాలు వారి అబ్బాయి భాను మా అన్నయ్య స్నేహితుడు. వీరి కుటండబంలో ఒకడిగా ఉండాలని ప్రభుని చిత్తము స్పష్టంగా గ్రహించునట్లు విశ్వాసలే ఈ సంబందము పెండ్లిగా మార్చుకోమని ప్రార్థనా పూర్వకముగా ప్రోత్సహించారు.

చెప్పనాశక్యం గాని ఆనందముతో నేను అమితంగా గౌరవించిన లలిత టీచరుగారు నాకు అత్తగారుగుట నిజగముగా దేవుడు నా జీవితంలో చేసిన గొప్ప అద్భుతము అరుణ నాకు సుపరిచిత స్నేహితురాలు మా వివాహం ఎందరో విశ్వాసుల సమక్షంలో క్రైస్తవ పద్ధతిలో జరిగింది. అప్పటి ఇప్పటికీ నాకు ప్రియమైన స్నేహితురాలిగా నాకు అనువైన ప్రేమ బంధముతో నిలిచి సామెతలు 31 లో ఆదర్శ మహిళగా నేడు నలుగురు బిడ్డల తల్లిగా నన్ను అనందంతో అలరించే తండ్రిగా నిలిపింది. మా వివాహం 1992లో జులై 16వ తేదిన జరిగింది.

**అత్త మామల అకస్మిక మరణము :**

నేను వివాహము చేసుకొనుటకు ఇష్టపడిన అరుణ విశాఖలో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన సమయంలో టి.వి. కార్యక్రమల్లో చేరుగ్గా పాల్గొన్న విశ్వాసి ఆమె ఆత్మీయ స్నేహితురాలు శాంతి కూడా అదే విశ్వ విద్యాలయంలో ఉండేది. వారి స్నేహం ఫలితంగా అరుణ అన్నయ్య భానుకు శాంతితో అదే సమయంలో సమయంలో, అదే తేది నాకు వివాహం కుదిరింది.

అరుణ అన్నయ్య భాను అమెరికాలో నేనున్న ప్రాంతం సమీపంలో వేరుగా ఉద్యోగిగా ఉండేవారు. మేము పరిచయముగా ఉండేవారము. శాంతి విజయవాడలో ఉండగా ఒక వారంలో పెళ్ళి జరుగనై యుండగాభాను అమెరికా నుండి వచ్చి విజయవాడ చేరాడు. ఇద్దరి వివాహము విజయవాడలో లారీ ఓనర్స్ అసోసియేషన్ హాలులో నిర్వహించారు.

అమెరికా నుండి నేను వివాహానికి ఆంధ్రప్రదేశ్ చేరే నిర్ణయంలో నుండు సమయంలో అకస్మాత్తుగా మరణ వార్త అందింది. రోడ్డు ప్రమాదంలో అరుణ తల్లి దండ్రులు పెళ్ళి కార్డులన్నీ పంచి వేసి పని పూర్తి చేసుకొని స్కూటరులో నిజమాబాదు రోడ్డుపై రెండు బస్సుల మధ్య నలిగిపోయి అతిధారుణంగా ఆకస్మికంగా మరణించారు. ఆ క్షణంలో వారి ఇద్దరు బిడ్డలైన భాను విజయవాడలో ఉండగా అరుణ గారి పిన్ని ఇంటికి జహీరాబాదు వెళ్ళింది. వారు మరణించినపుడు వారి బిడ్డలు దగ్గర లేరు. భాను అరుణ ఈ వార్త విని అవాక్కయ్యారు. దు:ఖ సముద్రములో యావత్తు బంధు మిత్రులు దిక్కుతోచని స్థితిలో రెండు రోజులలో పెండ్లి జరుగనైయుండగా సమాధి పూర్తి అయిన తరువాత జ్ఞాపకార్థ కూడికకు చేరి దు:ఖించారు. నేను కూడా ఆ సమయానికి వారందరినీ చేరి విచారంలో పెళ్ళి వాయిదా వేయాలని సంప్రదింపులు జరిగాయి. ఆ సమయంలో అరుణ మామయ్య గారు సజ్జా బర్నబాసుగారు ప్రార్థనా పూర్వకంగా వివాహం తారీఖు మార్పు చేయరాదని 16వ తేది జూలైలో వివాహము నిర్ణయించుట దేవుని చేవ్రాత నిర్ణయముగా పూర్తిగా గ్రహించాము. భానుతో శాంతికి, నాతో అరుణకు వివాహం ఒకే సమయంలో జరిగింది.

**ఉద్యోగంలో ఇబ్బందులు :**

మా జీవితంలో దేవుని హస్తమును స్పష్టంగా చూచాము. గొప్ప విశ్వాసుల గృహంలో మంచి ఆదర్శాలతో పెరిగిన అరుణ సహచర్యంతో క్రైస్తవుల సహవాసంతో మా వివాహ జీవితం ఆనందంగా సాగింది. నేను చేరిన ఉద్యోగంలో నాకు అసంతృప్తిగా నుండుటచే

నేను ఉద్యోగం వదలి నిరుద్యోగిగా ఉండగా ప్రార్థనానుభవం ద్వారా సహ విశ్వాసుల సలహా మేరకు క్రొత్త పార్మసీ షాపు అద్భుతంగా లభించింది. ఆ రోజులలో అరుణ అమ్మమ్మగారు మొదటి సంతానమైన బాబు సంరక్షణకై మా ఇల్లు చేరి ప్రార్థనలో మమ్ములను బలపరిచేవారు. వారి దర్శనంలో ఖాళీ షెల్ఫులలో ఒక షాపు కనిపించిందమ్మా అని అన్నారు. అదే రీతిగా అద్భుతంగా ఒక విశ్వాసి ద్వారా మరొక విశ్వాసి సాపు చాలా స్వల్ప సొమ్ముతో లభించగా ప్రార్థన పూర్వకంగా లభించిన వ్యాపారం దేవుని హస్తం ద్వారా అభివృద్ధి పథంలో నేడు 15 షాపులకు పెరిగి 150 లేదా 200 మంది ఉద్యోగులతో నిర్విఘ్నంగా దైవ సంకల్పంతో మంచి ఆదర్శాలతో నమ్మకముతో అవిరామ కృషితో సమర్థులైన ఉద్యోగస్తుల సహకారంతో దేవుడే మాకు ఇమ్మానుయేలుగా ఉంటున్నారు.

మా అత్తగారు వ్రాసిన ఉత్తరాలలో దేవుని సేవకై ఆర్థికంగా సహాయపడాలని సాక్షిగా జీవించాలని బోధ చేసేవారు. నా భార్య అరుణ ఆశయాలు అవే అయినందున అక్షరాల అనాథలు 75 మంది గత ఆశ్రమము సంరక్షణ సేవలో బైబిలు కాలేజి పాస్టర్లను తయారు చేయుటలో సజ్జా బర్నబాసుగారి సేవకై మోషేకు అహరోను వలె సేవకై చేతులు ఎత్తిపెట్టినట్లు నా కుటుంబము అరుణ అన్న భాను వాంతి కుటుంబము నిలిచాము. అమెరికాలో అభివద్ధి పొందిన కొలది ఆశీర్వాద కారకులుగా ప్రభువు నిలబెట్టుచున్నందున వినయంతో దేవునిని ఆరాధించి ఘనపర్చుచున్నాము. నేను, నా ఇంటివారు యెహూవాను సేవించెదము అనే నిబంధన అక్షరాల పాటిస్తూ నలుగురి బిడ్డలకు స్తుతి గీతాలు వివిధ రీతులుగా ఆలపించుటకు తర్ఫీదు చేయుచున్నాము.

**"తంబూర తోను, వీణతోను యెహూవాను స్తుతియించుడి" కీర్తనలు 150:3-5**

అనే మాటను పాటిస్తూ గిటారు, ఫిడేలు ఇంకా కొన్ని మ్యూజికల్ వాయిద్యాలతో నేర్పించి పాటలు నేర్పుటకై అన్ని రంగాలలో తర్ఫీదుకై ఉపాద్యాయులను నియమించాము. మా పిల్లలు పాటలు చర్చిలో వినుటకు ఆ సంఘ సభ్యులు ఆసక్తి చూపుట వారి ప్రశంశలు దీవెనలు మమ్ములను ప్రోత్సాహ పరచుట దేవుని కృపయే. మా వెబ్‌సైట్ దేవునిని ఘనపర్చాలనేది మా ఆకాంక్ష.

ఇటీవల క్రిస్మస్ సమయంలో గ్లోబల్ మినిస్ట్రీస్ అధినేత డాక్టరు చిగురుపాటి డేవిడ్ అంకుల్ గారు మా చిన్నారుల పాటలు చర్చిలో పాడాలని కోరారు. వెనువెంటనే కిడ్స్ ఫర్ క్రైస్ట్ నిర్వాహకులు మమ్ములను ఆహ్వానించగా ప్రత్యేక రీతిగా బహిరంగంగా మా కుటుంబం దేవుని సేవించుటలో ఆనందంతో పాటుగా 16 ప్రత్యేక బహుమతులు ప్రథమ స్థానం చేరగా దేవుని స్తుతించాము. ద్వితి 28 లో దేవుని ప్రేమించువారు దీవెనలు అందుకుంటారు. బిడ్డల అనారోగ్యం వలన సైతాను శోధనలు ఎదుర్కొన్నాము. శ్రమలో ప్రభువే ఆదరించుచున్నారు.

నా భార్య అరుణ స్నేహితురాలు వదినగారైన శాంతి మా అత్తగారు లలిత గారి వలె

మమ్ములను ఆదరించి ధైర్య పరచుట మా భాగ్యము. పెద్ద బాబు తీవ్ర జ్వరంతో కొన్ని నెలలు బాధపడ్డాడు. ఎన్నో పరీక్షల ఫలితంగా గుండెలో రక్తనాళాలలో రక్త స్రావణం జరుగుట వల్ల ప్రస్తుతం దేవుడు ఆయన హస్తం చాచి స్వస్థతా క్రమంలో ఉన్నాడు. రెండవ బాబుకు 4 సంవత్సరముల వరకు మాటలు రాలేదు. అద్భుతంగా నేడు ఎన్నో రంగాలలో సమర్థునిగా రాజుల చరిత్ర అద్యయన నేర్పరిగా నిలిచాడు. ఈ రీతిగా దేవుని ఘనపరచుటకు నిర్ణయించుకున్న కుటుంబంగా ఉన్న నా భార్యను ప్రభువు దీవించారు. 2006లో నా తల్లి అనారోగ్య స్థితిలో నా భార్య బిడ్డలు కొన్ని నెలలు ఇండియా వెళ్ళి వారి భక్తి గల ఉనికితో ఆమెను ప్రభావితం చేయగా క్రీస్తును నమ్ముట మా ధన్యత. దేవునికే మహిమ చెల్లిస్తున్నాను. నా క్రైస్తవ అనుభవంలో మానవాళి అంతటికి ఆశీర్వాదాలను తీసుకొనివచ్చు యేసు రక్తము పాపములను క్షమించును. పాపములు తొలగించి శుద్ధి చేస్తుంది. విమోచించి విజయాన్నిస్తుంది. శాంతిని ఇచ్చి శాప విమోచనిస్తూ భద్రపరుస్తుంది. స్వస్థపరచి ఆయన సన్నిధికి తెచ్చి నూతన పరచి మెండైన ఆశీర్వాదాలనిచ్చి జ్ఞానంతో అభిషేకించి నిత్యా జీవాన్నిస్తూ మనలను శక్తిమంతులను చేస్తుంది. ఇదే మా కుటంబాల సాక్ష్యము. క్రీస్తును ప్రేమిస్తే కృపా క్షేమాలు వెంబడి వస్తాయి. దీవెనలు ప్రాప్తిస్తాయి. అనుదినము ఆనంద మయము చేస్తుంది గనుక నా సాక్ష్యము ద్వారా అట్టి దీవెనలు పొందాలనీ నా ప్రార్థన. నేను నా వ్యాపారులతో కష్టమర్లతో క్రీస్తును గురించి సంప్రదించుటలో నాకానందం ఉంది. నా నమ్మకమైన వృత్తి ధర్మాలను గమనిస్తూ ఎందరో ప్రశ్నిస్తారు. మీ విజయాలకు ఆనందాలకు మీలో ఉన్న శాంతికి రహస్యమేమి ప్రసాద్? అని అడిగినపుడు నేను నమ్మిన క్రీస్తును గురించి సాక్ష్యమిచ్చు అవకాశము దొరికిందని ఉపయోగంచుకుంటాను. ప్రతి సంవత్సరము క్రిస్మస్ కాలంలో నా తోటి వ్యాపారస్తులు స్నేహితులు 15 పార్మసీలో పనిలో ఉన్న సభ్యులతో బంధువులతో పార్టీ చేసుకుంటాము. అరుణ అన్న భాను కుటుంబము మేము ఇతర స్నేహితులు పాటలు వాయిద్యాలతో మా సాక్ష్యము చెప్పుటలో క్రీస్తుతో పరిచయము లేనివారు ఆకర్షించబడుట విశేషము. ఈ రీతిగా నా జీవితంలో నన్ను వెదకి రక్షించిన క్రీస్తు ప్రేమతో మంచి కుటుఉంబ ఆశీర్వాద మిచ్చి ఉద్యోగంలో రాణించే ధన్యత ఇచ్చిన క్రీస్తుకు నా జీవితం అంకితం. నేను గొంతెత్తి ఈ దావీదుతో కలిసి ప్రార్థించగలను.

**"దయచేసి నీ దాసుడైన నా కుటుంబము నిత్యము నీ సన్నిధిని ఉండునట్లు ఆశీర్వదించుము. నీ ఆశీర్వాదము నొంది నా కుటుంబము నిత్యము ఆశీర్వదించ బడును గాక!" 2 సమూ 7:29**

దేవుడు మిమ్ములను దీవించును గాక. ఆమెన్.

# ౨. అన్ని పరిస్థితులకు సరిపోయిన రక్షకుడు నేను నమ్మిన నా యేసు

వెనిగళ్ళ అరుణాప్రసాద్, న్యూయార్కు, అమెరికా

**"మీరు చేసిన కార్యమును, మీరు పరిశుద్ధులకు ఉపచారము చేసి ఇంకను ఉపచారము చేయుచుండుట చేత తన నామమును బట్టి చూపిన ప్రేమను మరచుటకు ఆయన అన్యాయస్తుడు కాడు" హెబ్రీ 6:10-11**

ప్రభువైన యేసు నామములో అందరికి శుభములు.



నా పేరు అరుణా నా సాక్ష్యమును మీతో పంచుకొనుటకు ఇచ్చిన ధన్యతను బట్టి నా రక్షకుడైన యేసుకు కృతజ్ఞతలు చెల్లించి ఘనపరచుచున్నాను. నా బాల్యము నిజమాబాదులో గడిచింది. నేను, అన్నయ్య అమ్మ నాన్నలు ఉపాధ్యాయులైనందున క్రమశిక్షణలో పెరిగాము. అల్లారు ముద్దుగా అపార ప్రేమ పొందాము. నా అన్న పేరు భాను. నాని అని పిలిచేవారము. మా అమ్మమ్మ పేరు సీతా మహాలక్ష్మీ క్రీస్తును నమ్మిన తరువాత పేరు సంతోషమ్మగా మారింది. క్రైస్తవ విశ్వాసంతో పరిశుద్ధాత్ముని పరిచర్యలో అద్భుత క్రియలు జరిగిస్తాడని వారు నమ్మిన బైబిలు వాక్యం కీళ్ళను మూల్గులను చీలుస్తూ భక్తిపరులు గల వ్యక్తులను మార్చగలదు. క్రీస్తు కొరకు సాక్ష్యమిచ్చుట విశ్వాసాన్ని ఇతరులతో పంచుకొనుటకు స్ఫూర్తినిస్తుంది. ఇదే మా అమ్మమ్మ జీవితంలో గమనించిన సత్యాలు ఆమె నమ్మిన క్రైస్తవ సత్యాలు మా అమ్మ లలితమ్మకు, కుమారుడు సజ్జా బర్నబాసు గారు నేడు గుడివాడలో దైవ పరిచర్య జరిగిస్తున్న మామయ్యకు నేర్పించారు. దేవుని నమ్మినందుకు ఎన్నో ప్రతికూలతలు అడ్డంకులు తప్పవు గాని ఆ పరిస్థితులలో దేవునిని ఆశ్రయించి ఆ సమస్య దేవుని చేతికి అప్పగించగా ప్రతి కీడు మేలుగా మార్చగలరని నేర్పించింది. క్రీస్తును నమ్మి రక్షణ పొందితే నిత్యత్వానికి వారసులగుట ద్వారా పరలోక రాజ్య వారసులై బంగారు వీధులలో తిరిగే నిరీక్షణనిస్తుంది. అప్పటికి హిందు వివాహం చేసుకున్న మా అమ్మ వెంకటేశ్వర్లు అనే పేరుగల మా నాన్నను క్రైస్తవ విశ్వాసంలోకి మార్చగలననే ధీమాతో ఉండేది.

**"ఓ స్త్రీ నీ భర్తను రక్షించెదవో లేదో నీకేమి తెలియును" 1కొరిం 7:16**

ఈ వాక్యం అమ్మను ధైర్యపరచగా మా అమ్మ మా నాన్న తన నిర్లక్ష్య స్వభావము కలిగి శ్రమలు పెట్టగా ఓర్పుతో భరించుట చూచాను. శ్రమలంటే పేకాట ద్వారా బాధ్యతలు లేని జీవితం జీవించేవాడు. వారి ప్రేమ మాత్రము అపురూపంగా ఉంటు మమ్ములను ప్రాణంగా చూచేవారు. అమ్మ మాత్రము తన కుటుంబము ఉద్యోగము, సమాజము బిడ్డలు ఇవన్నీ దేవుడిచ్చిన దానమని దీవెనల ఫలితమని నమ్మింది. నాన్న మాత్రం పేకాట వ్యసనానికి బానిసగా మారి తన జీతము పూర్తిగా నష్ట పరిచేవారు. కుటుంబ బాధ్యతలు ఎరుగల మాసిపోయిన వస్త్రములతో ఇల్లు చేరిన నాన్నను మా అమ్మ పల్లెత్తు మాట అనేది కాదు. క్రీస్తు చూపించు ఆప్యాయతతో ఆదరించి, చిరునవ్వులు చూపిన సహనము మా బాల్యంలో 7 సంవత్సరములు గమనించగా నా తల్లి ప్రార్థనలో గొప్ప మార్పు చూచింది. ఆ రోజు అమ్మకు ఒక కల వచ్చింది. ఆ కలలో పెద్ద పాము కనిపించింది. ఇంట్లోకి ప్రవేవించిన పామును మూడు ముక్కలుగా చేసి చంపి సాక్ష్యము కొరకు దాచినట్లుగా కల చూచింది. దానికి నెరవేర్పుగా ఒక రోజు పేకాట నుండి ఇంటికి వచ్చిన మా నాన్న అమ్మతో లలితా మనలను ఇంత వరకు పీడించిన సైతాను చనిపోయింది అన్నాడట. అమ్మ నమ్మిన విశ్వాసాన్ని నాన్న కూడ నమ్మి స్వీకరించి క్రీస్తు సిలువ ధ్యానం ద్వారా పాపాలు పశ్చాత్తాప పడి సంఘ క్రమంలో రక్షణ పొంది ఆ తరువాత బాప్తిస్మము తీసుకున్నారు.

అమ్మ నాన్నలు రక్షణానుభవం తరువాత వారి విశ్వాస జీవితానుభవాలే నేటికి అన్నకు నాకు గొప్ప స్ఫూర్తి ఆదర్శాలుగా నిలిచాయి. మా బాల్యమంతా శాంతి, ఆనందంతో యెహోషువ వలె నేను నా ఇంటివారు యెహోవాను సేవించెదము అన్నట్లు ఘనంగా సాక్ష్యమిచ్చేవారు. వారి భక్తి ప్రభావము అద్భుతాల నిలయమయింది. నేడు నేను అన్నయ్య కుటుంబ సమేతంగా ఉన్నత విద్యతో అమెరికాలో స్థిరపడినాము. మా తల్లిదండ్రులు అంచలంచల విశ్వాసము అవిరామ కృషి అకుంఠిత దీక్ష వలన మేము సమర్థులముగా సాక్షులముగా నిలిచాము.

**"ఆ విశ్వాసము మొదట నీ అవ్వ అయిన లోయిలోను, నీ తల్లి అయిన నీకేలోను నివసించెను" 1తిమోతి 1:5**

మా అమ్మమ్మ మొదటిలో హిందువుగా ఉండగా మా తాత గారికి అస్వస్థత కలిగింది. ఎవరో క్రీస్తు సువార్త ప్రకటించే పాదాలు సుందరం కాగా వాటి ఫలితమే మా తాత గారి అద్భుత స్వస్థత యేసు నామ ప్రభావం గ్రహించి క్రైస్తవులయ్యారు. నలుగురు బిడ్డలతో తాతయ్య, అమ్మమ్మ క్రీస్తును స్వీకరించారు. సేవకు సమయము, ధనము ఇవ్వవలసినదిగా వారి స్ఫూర్తి మా అమ్మకు నాకు అన్నయ్యకు దండిగా లభించింది. దుష్టుల ఆలోచన చొప్పున నడువరాదని వాక్యాన్ని దివారాత్రులు ధ్యానించాలని అమ్మ మాకు నేర్పింది. వాక్యము ఖండితముగా నేర్పించేవారు. అనేకుల సేవకుల అవసరాలలో పాలుపొందాలని చెప్పారు. నాలో నగలు, ఆడంబర దుస్తుల కాంక్ష లేదు. దాచుకున్న సొమ్ముతో మా ఇంటికి వచ్చిన

భక్తులకు ఇచ్చుటలో ఆనందించేదాన్ని వాక్యాలు కంఠత నేర్చుకోమని దండించిన తల్లిదండ్రుల ఆశయు నేడు కొన్ని వందల వాక్యాలు నేర్చుకోగల ప్రతిభ పొందుట దేవుని కృప.

మా అమ్మ లిలా కుమారిగారు గొప్ప విశ్వాసీ. జహీరాబాదులో భర్త గారితో గొప్ప సేవ చేశారు. ఎందరో విధ్యార్థులకు ఆత్మీయతలో ఆధ్యాత్మిక బలాన్ని అందించగా నా భర్త ప్రసాదుగారు ఆమె వల్ల మేలు పొందిన వారే. ఆమెకు ఇద్దరు సంతానము. రక్త దోషం వల్ల మరణించారు. అనేకులను వారి స్వంత బిడ్డలుగా ప్రేమించారు. నేను ఆంధ్రాలో యం.యస్.సి విశాఖలో చదివాను. అన్నయ్య భాను యం.యస్.సి ఫిజిక్స్‌లో చదివి అమెరికా చేరాడు. అన్నయ్య కంప్యూటరు చదువుతో పాటు ఫార్మసీ చదివి వ్యాపారంలో స్థిరపడినాడు. దైవ సేవకు నా కుటుంబంతో పాటు అమెరికాలో నేడు సేవ చేస్తున్నాము. నేను ఫార్మసీ వ్యాపారము చేశాను. దైవ సేవలో ఉన్న ప్రసాదు గారితో నలుగురు బిడ్డలతో అమెరికాలోనే ఉన్నాను. నా అన్నకు విశ్వాసియైన శాంతితో వివాహం అయింది. బిడ్డలతో సేవా వ్యాపారంలో సాగిపోతున్నాను.

**గతంలో నా విధ్యార్థి జీవితం:**

నా రక్షణానుభవం చాలా సాఫీగా అమ్మ నడిపింపుతో సాగింది. రక్షణ అనగా నోటితో ఒప్పుకొని హృదయములో విశ్వసించాలనియు సిగ్గుపడకుండా సాక్ష్యమివ్వాలని నేర్చుకున్నాను.

**"నన్ను గూర్చి సాక్ష్యమివ్వలంటే సిగ్గుపడినచో దేవదూతల ముందు సిగ్గు పడతాడు" లూకా 9:26**

నూతన విశ్వాసికి శిష్యత్వాన్ని గూర్చి బోధిస్తే అతని విశ్వాసం లోతుగా వెళ్ళి నిలచి బలమైన చెట్టుగా నిలుస్తుంది. మనస్సులో నెమ్మది శాంతి నెలకొంటాయి. ఎంతసేపు ప్రార్థిస్తున్నామని కాదు గాని ప్రార్థన ఎలా చేస్తున్నామో అది ముఖ్యము దేవుని ఆత్మ మనము ప్రేరేపింపబడుటకు సహాయపడి ప్రతి అవకాశము వాడుకునేలా కృతజ్ఞతలు జీవించుటకు తోడుపడుతుందని చాలా నేరుకున్నాను.

నేను హాస్టల్లో ఉండగా చాలా మౌనంగా నా పని చూచుకొనేదానిని. అందరూ నన్ను చాలా ఇష్టపడేవారు. ఎప్పుడు చెరగని నవ్వుతో పాటలు పాడుతూ తిరిగేదానిని. నేను ప్రభువు సన్నిధిని మోస్తున్న అనుభాన్ని నా స్నేహితులంతా గుర్తించేవారు. పాటలు శ్రావ్యంగా పాడుట చేత కాదు. గానీ ఎప్పుడు నా పాట దేవుడిచ్చేవారు. కొందరు ఒంటరిగా నిరాశలో హస్టలులో బెంగతో ఉన్న స్నేహితులు నా పాటలు వింటు ఉత్సాహపడేవారమని సాక్ష్యమిచ్చేవారు. నాలో నిలిచియున్న ఆనందం కావాలని కోరేవారు. నేను వెళ్ళు సహవాసమునకు వారిని ఆహ్వానించేదాన్ని నాకు ప్రాధాన్యత నిచ్చి ప్రెసిడెంటుగా ఉంచారు.

నా కర్తవ్య నిర్వాహణలో చూపించు సమర్థతను బట్టి చాలా మంది సన్నిహితులైన స్నేహితులుండేవారు. నా జూనియర్ శాంతి విజయవాడ వాస్తవ్యురాలు. నాతో చాలా ప్రేమగా మెలిగేది. నా తల్లి వ్రాసిన ఉత్తరాలన్న నా స్నేహితులంతా పౌలు సంఘములకు వ్రాసిన

లేఖవలె ఎన్నో ఆత్మీయ సలహాలతో నిండియుండేవి గనుక చదివి ఆధ్యాత్మిక బలం పొందేవారు. నేటికి నా స్నేహితులు అమ్మ ఉత్తరాలను దాచుకొని గౌరవించుట నాకు వదినగా మారింది. నేటికీ మా స్నేహ బంధం ఎంతో గొప్పగా నిలిచే ఉంది. అమ్మ వ్రాసిన ఉత్తరాలను శాంతి నేటికి జ్ఞాపకం చేస్తూ నా బలహీనతలో తల్లి వలె ఆదరించుట నా భాగ్యం. ఒకసారి కాలేజి చదివే రోజులలో క్రిస్మస్ పార్టిలో నేను దైవ సందేవాన్ని సాక్ష్యాన్ని వివరించారు. ఆ తరువాత ఒక విధ్యార్థి నన్ను చేరి అక్కా అరుణ గారి సందేశానికి నాతో పాటు అవాక్కయినవారెందో ఉన్నారు తెలుసా? ఎంతో బాగా మాట్లాడావని నన్ను అభినందించింది. ప్రతి పనిలో దైవ సన్నిధి వెదకి ప్రార్థించేదాన్ని నా సీనియర్ రంగనాథ జూలియస్ ఆధ్యాత్మిక సలహాలందిస్తూ నా పనులను గుర్తించి ప్రశంశించేవారు. నా విద్యాకాలంలో అనేకులు ఆద్యాత్మిక మేలులు పొందుటను బట్టి దేవుని ఘనపరిచేదాన్ని నన్ను వానియందే నేను సమస్తమును చేయగలను నిజమే ఎవరి మనస్సు దేవునిపై పూర్తిగా ఆనుకొని ఆదారపడి జీవిస్తారో వారు విజేతలుగా రానిస్తారు.

**నా వివాహ జీవితారంభం.. తల్లిదండ్రుల అకస్మిక మరణం :**

నిజామాబాదులో మా తల్లిదండ్రుగా పని చేసేవారు. ఇంటిలో ప్రైవేటు చేప్పేవారు. వారికి విద్యతో పాటు క్రీస్తును గూర్చిన సువార్త బోధించుట పరిపాటి. ఎందరో క్రీస్తును రక్షకునిగా అంగీకరించుట ద్వారా నేడు గొప్ప విశ్వాసులయ్యారు. మా అన్నయ్య భాను స్నేహితుడైన సాంబ శివరావు గారి వారి స్నేహితుడి తమ్ముడైన ప్రసాదు ప్రియమైన శిష్యుడు వారి సేవలకు ముగ్ధుడై నేడు నా భర్తగా నిలిచారు. ప్రసాదు గారు నా బాల్య స్నేహితుడు. ఆయన అమెరికాలో స్థిరపడ్డారు. అవివాహితునిగా అమెరికా చేరాక విశ్వాసినే భార్యగా పొందాలని కోరారు. మా అమ్మ నాన్న నివసించే ప్రాంతంలో ఉండేవారు. ఆయన తల్లి దండ్రులకు 10 మంది సంతానంలో ఆఖరివాడు నేను తన భార్యగా ఉంటే మంచిదని పెద్దల సలహా మేరకు నాతో వివాహము స్థిరపడింది. మా అమ్మ నాన్నగారు ప్రసాదు గారితో నా పెళ్ళి నిర్ణయము చాలా ఆనందం కలిగించింది. నా తల్లి ఉత్తరాలను అభిమానించే వీరాభిమానిగా అమ్మ ఉత్తరాలను నేటికి కంప్యూటరులో స్కాను చేసి దాచుకున్న నా భర్త అభిమానాన్ని బట్టి చాలా ఆనందిస్తాను. అదే సమయంలో నా అన్నకు నా ప్రాణ స్నేమితురాలు గొప్ప విశ్వాసీ శాంతితో అదే ముహూర్తంలో ఇద్దరికీ క్రైస్తవ పద్ధతిలో వివాహము నిర్ణయమైంది. అందరం అత్యానందభరితులమై ఆ గొప్ప సమయానికి క్షణాలు లెక్కిస్తూ గడుపసాగాము.

మేమంతా కలిసి దేవుని సేవ గొప్పగా కొనసాగించగలమని నిరీక్షించాము. అది 1992 సంవత్సరము జూలై నెలలో నా అన్న భాను ముందుగా పెండ్లి ప్రయత్నాలలో అమ్మ నాన్నలకు సహకరించాలని విజయవాడ చేరాడు. నేను మా పిన్నితో జహీరాబాదులో ఉన్నాను. మా వివాహ తేది జూలై 16, 1992 నిర్ణయించగా మా తల్లిదండ్రులు ఎంతో సంబరంగా పెండ్లి పిలుపు అనేకులకు అందించి స్కూటరు వాహనంలో ప్రయాణించే సమయంలో రెండు

బస్సుల మధ్య ఆ స్కూటరు ఇరుక్కుపోయి తప్పించుకొనే దారి లేక ఇద్దరు ఘోర మరణం రక్తసిక్తమై ఘోరమరణం పాలయ్యారు. రొడ్డుపై పడిఉన్న స్థితి అనేకును దిగ్భ్రాంతులను చేసి దు:ఖ సాగరంలో ముంచింది. కన్న బిడ్డలము మేమిద్దరము దగ్గరలో లేము. పెండ్లి సమయము సరిగ్గా ఒక వారము ఉంది. వారి వయస్సు 41, 42 సంవత్సరాలు మాత్రమే. సరిగ్గా జూలై 12, 1992 విరిద్దరి సమాధి కార్యక్రమానికి అనేకులు విచ్చేసి అవిరామంగా కన్నీరు కార్చారు. మా దు:ఖమునకు అవధులు లేవు. సంస్మరణ ఆరాధనలో బంధువులంతా ఎంతో భారంతో ప్రార్థన చేశారు. పెండ్లి వాయిదా వేయుట కన్నా అమెరికా నుండి విచ్చేసిన అన్నయ్య, ప్రసాదుగారు వచ్చి ఉన్నారు కదా. ప్రభువే వారిని ధైర్యపరచి బలపరచగలరన్న నిరీక్షణతో దైవచిత్తంలో వివాహాన్ని జరిపించారు. ఎందరో గొప్ప విశ్వాసులు ప్రార్థించిన ప్రార్థనా ఫలితంగా గుండె ధైర్యముతో నలుగరము అమెరికా చేరాము. గతంలో అమ్మ నాన్నలు అనారోగ్యంగా ఉన్న సమయంలో మరణానికి ముందు రోజులలో నేను ప్రార్థించాను.

"ప్రభువా, అమ్మ నాన్నలు ఎంతో అన్యోన్యంగా ఉండేవారు కదా వారిద్దరిలో ఎవరిని ఒంటరిగా ఉంచకండి, ఇద్దరు కలిసి బ్రతకాలి లేదా ఇద్దరు దేవుని సన్నిధి ఒకేసారి చేరాలి. ఇదే నా కోరిక అన్నాను. నా మనస్సులో ఆశయాన్ని ప్రభువు గౌరవించారని ఇద్దరు చిన్న వయసులో తమ కర్తవ్యాన్ని నెరవేర్చి ప్రభువు పిలిచిన సమయంలో బంగారు వీధులలో సంచరించు ధన్యత కలిసి పొందుచున్నారని మనస్పూర్తిగా ఆనందిస్తున్నాను. తల్లిదండ్రులు లేని లోటు ఆ ప్రభువే తల్లిదండ్రులుగా ప్రేమిస్తూ తీర్చుచున్నారు. గతంలో ఆమె చేసిన సందేశము తరచుగా మననం చేసుకుంటుంన్నాను. అమ్మా నగలు బట్టలు ఆచారాలలో సంతోషం లేదు. దేవుని సేవలో నిజమైన ఆనందం ఉంది. దేవుని సేవకు ఖర్చు పెట్టడంలో శాంతి లభిస్తుంది. ఒక భక్తుడు కాల్గెట్ అను పేరు గల భక్తుడు టూత్ పేస్టు వ్యాపారం ద్వారా తన వ్యాపారంతో సంపదను అంచెలంచెలుగా పెంచుకొని చివరకు 90 శాతం సంపాదన దైవ సేవకై వినియోగిస్తూ 10 శాతం మాత్రమే తన స్వంత ఖర్చులకు వినియోగిస్తున్నాడని తెలిసికొని దేవునిని స్తుతించాను. అమ్మ, నేను అన్నయ్య కూడా దైవ సేవలో ఉండాలని ఆయన మహిమ కొరకు జీవించాలని నా ఆశ. మెట్టింటికి ఆశీర్వాదకరంగా వారి రక్షణకై భారం వహించాలని ఈ మాటలు అక్షరాల పాటిస్తూ నా భర్త నేను మా అమ్మ పేరున ఉన్న లలితా చిల్డ్రెన్ హొూమ్ నందు 75 మంది అనాథలను పోషిస్తున్నాము. బైబిలు కాలేజి మా మామయ్య సజ్జా బర్నబాసుగారు నిర్వహించుచున్న దేవుని సేవకు చేయుతనందిస్తున్నాము. అన్నయ్య భాను కుటుంబం కూడా అమ్మనాన్నల ఆశయాలను అనుసరించుచున్నారు.

**దాంపత్య జీవితంలో దేవుని కృప :**

ప్రభువు దయ వల్ల యోగ్యుడైన నా భర్త ప్రసాద్ గుణ గణాలు ఉత్తమమైనవి. సహనశీలి, జ్ఞాన వివేకము కలిగి శాంత వదనముతో నిండిన ప్రేమా ఆప్యాయతలను నాకు నా బిడ్డలకు

పంచుతున్న ఉత్తమ సంస్కారవంతుడు. అందుకు దేవుని సదా స్తుతిస్తాను. అమెరికా వచ్చాకా నేను కూడా ఫార్మసీ కోర్సు చదివాను. నా భర్తతో పాటు 2004 వరకు ఫార్మసీలో పని చేసి ఎన్నోవిధాల భర్తకు సహకారానందించేదాన్ని. నా భర్త అనుభవం ద్వారా స్వంత ఫార్మసీ షాపు నెలకొల్పారు. నా మొదటి సంతానము ప్రశాంత్ పుట్టగానే ఎంతో ఆనందించాము. మా అమ్మమ్మ నాకు అమ్మ లేని లోటు తీర్చారు. ప్రార్థనలో బలమైన తోడుగా ఉండేవారు. తరువాత రెండవ బాబు ఆనంద్ పుట్టాడు. ఆనంద్ పుట్టిన 4 సం॥ వరకు వాడికి మాటలు రాలేదు. చాలా దు:ఖముతో ఇండియా పంపాము. చాలా వైద్య పరీక్షలు జరిపించాము కష్టమన్నారు ప్రత్యేక తర్ఫీదు ఇచ్చే పాఠశాలలో చేర్పించాము. ఎడతెగక ప్రార్థించాము.

**“దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగుచున్నవని యెరుగుదము” రోమా 8:28**

ఇదే వాగ్ధానము నమ్మాను. మా మేనమామ సజ్జా బర్నబాసుగారు అమెరికా లో మమ్ములను దర్శించి ప్రార్థన చేశారు. ఈ క్లిష్ట పరిస్థితులలో ప్రసాదు గారి దగ్గర నుండి ధైర్యము నిబ్బరము ప్రార్థనలో పట్టుదల గొప్పగా నన్ను ఆశ్చర్యపరిచేది. నా వలె భక్తి గల అమ్మ నాన్నవద్ద పెంపకంలో క్రీస్తును ఎరుగని గతంలో నుండి వచ్చి గొప్ప అనుభవమున్న విశ్వాసిగా నిలిచి నాకు అండగా ఉన్నారు. పూర్ణహృదయముతో దేవుని వెదకినచో కనికరిస్తాడు. దేవుని మించి ఎవరిని ప్రేమించిన విగ్రహమే. ప్రభువే మాకు అన్నిటికన్నా ఘనమైన వానిగా ఎంచుకున్నాము. వట్టి మాటలలో కాదు క్రియలలో విశ్వాసము చూపుట ఆరంభించాము. నిజానికి అవసరాలలో ఆదుకున్నవారే నిజమైన స్నేహితులు ఆ తరువాత కొద్ది రోజులో అన్న, వదిన శాంతి మరికొందరి విశ్వాసుల ప్రార్థనా ఫలితంగా నా బాబుకు అద్భుత రీతిగా మాటలు వచ్చాయి. నేడు 4 రకాల వాయిద్యాలు వాయించడంలో నేర్పరిగాను, ఎన్నో వందల వాక్యాలు నేర్చుకొని ఎన్నో పోటీలలో గొప్ప విజేతగా ప్రభువును ఘనపర్చుచున్నాడు.

మనము యేసు చేసిక మేలులకు ఆదారము అపారమైన ప్రేరమ ఎవరు తాకని వారిని యేసు తాకారు. ప్రేమకు నోచుకోని వారిని ఆయన ప్రేమించాడు. కఠినాత్ములకు బోధించాడు. మనము నమ్మిన దేవుడు ఆశ్యర్యకరుడు, ఆలోచనరక్త, బలవంతుడు. సమాధానకర్త ఆయనే మనరక్షకుడు.

**రెండవ అద్భుతము యేసు చేశారు.**

ఎడతెగక ప్రార్థన చేయుడి. ఇదే నినాదము మా కుటుంబములో క్రమముగా అమలు చేసుకున్నాము. 2009 డిసెంబరు క్రిస్మస్ సమయంలో పెద్ద పార్టిని ఏర్పాటు చేశాము. ఫార్మసీల షాపుల అభివృద్ధి ప్రభువు చేసినందుకు కృతజ్ఞతగా 200 మంది సభ్యులను ఆహోనించి మా బిడ్డల పాటలు, వాక్యము కంఠత చెప్పుట నా భర్త నేను సాక్ష్యము చెప్పుట వలన క్రీస్తు నామమును ఘనపరిచాము. మా ప్రార్థనలకు ఫలితంగా సేవ పేరిగింది. మా సంస్థలలో సమాధానం నెలకొంది. ఎంతో ఆనందంగా జీవిత యాత్ర కొనసాగించే తరుణంలో పెద్దబాబు

ప్రశాంత్‌కు భయంకరమైన జ్వరం తీవ్రతతో చాలా క్షీణించి బల హీనమయ్యాడు. ఎంతో ప్రతిభతో పాటలన్నిటికీ సంఘంలో రాణించిన బాబు మూలపడి నీరసంగా పడియుండుట బాధ కలిగించేది. డాక్టర్లు వైరస్ జ్వరం అని తెలిపారు. ఇండియాలో స్వస్థత పొందవచ్చు అని అక్కడికి పంపాము. జ్వరం 105 డిగ్రీలు చేరింది. తిరిగి అమెరికా వచ్చేశాడు. తిరిగి డాక్టర్లు పరీక్షించగా నీలిరంగుగా మారుట వలన గుండెలో వ్యాధి కలదని గొంతు బాధ వలన వచ్చిందన్నారు. ఏదో సైతాను శక్తి పీడిస్తుందని భావించి ఎందరో పాస్టర్ల ప్రార్థన కోరాము. ఒక పాస్టరుగారు చెప్పినదేమనగా అమ్మా, లాజరును బ్రతికించుట దేవుని మహిమ కొరకే కదా! అన్నారు. అయితే లాజరు వలె మరణించుట తప్పదా? అని భయపడ్డాను. బాబు ప్రశాంత్ ఏ మాత్రం బాధ పడేవాడు కాదు. గుండెలో రక్తస్రావం జరుగుతుందని ఆపరేషన్ అవసరమని డాక్టర్లు నిర్ధారణ చేశారు. ప్రార్థనయే మా ఆయుధము

**"యెహోవా మీ పక్షమున యుద్ధము చేయును మీరు ఏరకనే ఉండవలెనని ప్రజలతో చెప్పెను. " నిర్గమ 14:14**

మేము చాలా మంది డాక్టర్లను సంప్రదిస్తూనే ప్రార్థనలో కనిపెట్టివారము. బాబు విశ్వాసీగా ఉండుట వల్ల వాడు ఒక రోజు చెప్పిన మాట మాకు బాగా ఆశ్చర్యం కలిగించింది. డాడి, మమ్మీ నా జీవిత రథ చక్రాలకు సారథి క్రీస్తే. నన్ను నడిపించేది దేవుడే కదా. మా బాధను చూస్తూ ప్రశాంత్ మాకే ధైర్యం చెప్పేవాడు. మమ్మీ నీవు అగ్నివంటి మహా శ్రమలో ఉన్నట్లు బాధపడుతున్నావెందుకు. నేను చాలా ప్రశాంతంగా ఉన్నానమ్మా అనేవాడు. రెండవసారి అద్భుతంగా మందుల ద్వారా ఆపరేషన్ లేకుండా నేటికి నడిపిస్తున్న దేవుడు పరమ వైద్యుడు. ప్రతి దినము పెద్దబాబు 13 వాక్యాలు, చిన్నబాబు ఆనంద్ 9 వాక్యాలు పాప 5 వాక్యాలు కంఠస్థం చేయుచూ అనేక పాటలు వాయిద్యాలతో పాడుతూ దేవుని కీర్తిస్తున్నాము.

**"నేను నా ఇంటివారు యెహోవాను సేవించెదము" యెహోషువ 24:15**

ఇదే మా బలముగా నమ్మాము. యెబు భక్తుడే మాకు ఆదర్శము. కొందరు స్నేహితులు మీరు తప్పు చేశారా? ఎందుకు మీకు ఈ శ్రమలు అనేవారు. మరి కొందరు అరుణ నీది చాలా అచంచల విశ్వాసము. నీ తల్లి లలితగారు గొప్ప విశ్వాసీ ఆమె ఉత్తరాలే మమ్ములను ఈ స్థితిలో భక్తితో ఉండే ధన్యతను ఇచ్చాయి. మేము పరలోకం వెళ్ళినపుడు అరుణ తల్లి ఎక్కడ? అమెను చూడాలని ఆశిస్తాము. ఈ శ్రమకు అసలు కారణము దేవుడే నీకు ప్రత్యక్ష పరచగలరని మా విశ్వాసము. మన అందరి విశ్వాసాలు పరీక్షించి గొప్ప అంతస్థులో స్థిరపరచుటకు ఈ శ్రమ అనుమతించారు దేవునిని నమ్ము అనేవారు. యోబు చెప్పినట్లు శోధించబడిన తరువాత సువర్ణము వలె మార్చగలరని తెలుసుకున్నాను. **"నీ ధర్మ శాస్త్రము నాకు సంతోషమియ్యని యెడల నా శ్రమయందు నేను సంతోషించియుందును" "నీ కట్టడలను నేను నేర్చుకొనునట్లు శ్రమ నొందుటయే నాకు మేలాయెను"** ఈ మాటలు కంఠత వాక్యంగా నా బిడ్డలు నాతో చెప్పగా దాన్ని జీర్ణించుకొని మేమంతా నాతో వేదికపై నాటక సూత్ర

ధారులముగా మా విశ్వాసము అనేక చూపరులకు విశ్వాసము పెంచేదిగా ప్రభువు దీవించుట మా భాగ్యము, ధన్యతగా భావిస్తున్నాము"

**"దేని గూర్చి చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థనా విజ్ఞాపన చేత కృతజ్ఞతాపూర్వకంగా మీ విన్నపములు దేవునికి తెలియచేయుడి. ఫిలి 4:3**

ఈ వాక్యము ఆధారంగా మేము దేవుని పాటలతో కీర్తించి ఆయనకే మహిమ చెల్లించుట నేర్చుకున్నాము. మా పిల్లలలో తలాంతులను ఇతరులు ప్రశంశించి నపుడు కూడా మౌనంగా స్తుతిస్తాను.

**"మాకు కాదు యెహోవా మాకు కాదు. నీ కృపా సత్యములను బట్టి నీ నామమునకే మహిమ కలుగును గాక" కీర్తనలు 115:1**

ప్రభువు చేసిన మూడవ అద్భుతము :

నేను నా ఇద్దరి బిడ్డల పట్ల ప్రభువు చేసిన తలాంతులను తలపోసుకొని స్తుతించుచు నా నలుగురు బిడ్డలను ప్రభువు ప్రేమలో పెంచుకుంటు సాగిపోవు తరుణంలో నాకు అనారోగ్యం సంభవించి 2010 జూన్‌లో అతి నీరసమై చేతులు చాలా బలహీనమయ్యాయి. కనీసము ఒక స్పూను కూడా మోయలేని నీరసంలో ఉండగా డాక్టర్లు పరీక్షించి వైరస్ ఫీవర్ అని సింద్రోము వల్ల సంభవిచిందన్నారు. ఆ పరిస్థులలో చాలా కృంగిపోయిన సమయంలో నా వదిన నా స్నేహితురాలైన శాంతి నాకు తల్లి లేని లోటు తీర్చింది. నా ప్రక్క చేరి దైవ వాక్యాన్ని చదివి ధైర్యమిచ్చేది.

**"భూమి మీద నీ మార్గము తెలియజేయబడునట్లు అన్యజనులందరిలో నీ రక్షణ తెలియబడునట్లు ఆయన ముఖ కాంతి మాపై ప్రాశించును గాక" కీర్తన 67:1, 2**

"నీతి సూర్యుడు నీపై ఉదయించును అతని రెక్కలు ఆరోగ్యమునిచ్చును"

మలాకీ 4:2

క్రమముగా నాలో వాక్య బలంతో ఆరోగ్యము చేకూరింది. నా బలహీనతో ఎన్నో విలువలు గ్రహించాను. నా భర్త అవిరామంగా నన్ను ఆదరించి సహకరించి సహనముతో చూపిన అనురాగ ప్రేమలు మరువలేను. మా కుటుంబమంతా ఒకరిపై ఒకరు ఆదారపడుచూ ఆప్యాయతతో అతి సన్నిహితులమయ్యాము. నా ప్రార్థనా జీవితాన్ని మార్చు ప్రభువా, నా భర్త బిడ్డలను నేను మార్చుటకు ముందుగా నన్ను మార్చండి. నన్ను నా కుటంబానికి దీవెనగా ఉంచండి అని ప్రార్థించాను.

**"నా ప్రాణము మౌనముగా ఉండక నిన్ను కీర్తించునట్లు నా అంగలార్పును నీవు నాట్యముగా మార్చియున్నావు". కీర్తన 30:11**

నా బిడ్డలలో వాక్యము సమృద్ధిగా ఉండుటయే నేను మా అమ్మ దగ్గర నేర్చుకొని వారికి నేర్పాను. వారి ప్రగతికి ఆధారము అదే. ఎన్నో కొత్త స్థలాలు దర్శించుట కాక ఇంట్లోనే

చాలా జ్ఞాన వివేకాలు వాక్యం ద్వారా నేర్చుకున్నారు. ఏ సమయంలో ఏమి చేయాలో సమయోచిత విజ్ఞానం దేవునియందు భయభక్తుల వల్లనే అది లభిస్తుంది.

**"ఆహారము వలననే కాక యెహోవా సెలవిచ్చిన ప్రతి మాట వలన నరులు బ్రతుకుదురు"**

**దిన 8:3**

**"వినికిడి చేత నిన్ను గూర్చిన వార్త వింటిని. నేడు కన్నులారా చూచుచున్నాను"**

**యోబు 42:6**

క్రీస్తులో నేను నా కుటుంబము సన్నిహితంగా ఉండుట నేర్చుకున్నాము. ఇదే నేను స్వీయ సాక్ష్యముగా నా జీవిత అనుభవములను మీ ముందు ఉంచుతున్నాను.

"నా నామములో ఏది అడిగినా ఇస్తానన్నా క్రీస్తు మీకు కూడా ఇవ్వాలని నా ఆనందం మీరు పొందాలని నా ప్రార్థన" ఆమెన్!

ఎన్ని తలచినా ఏది అడగినా జరిగేది నీచిత్తమే ప్రభువా – హల్లెలూయా

# 3. విలువైన భక్తి గల తల్లి బోధలలో ప్రభావితమైన నా జీవితం ధన్యమైనదని దేవుని స్తుతిస్తున్నాను.

గద్దె భాను ప్రసాద్, న్యూయార్క్, అమెరికా

"దేవుని స్తుతియించుడి ఎల్లప్పుడు దేవుని స్తుతియించుడి". కీర్తనలు: 150:1



ప్రభువు నామమును స్తుతించి కీర్తించుట ఎంతో మంచిది. స్తుతి ఆరాధన విశ్వాసికి ఉచ్ఛ్వాస, నిస్వాసగా భావిస్తూ పాడుట నేర్పిన నా తల్లిని బట్టి స్తుతిస్తూ నా జీవిత సాక్ష్యాన్ని మీతో పంచుకొను ధన్యతకై దేవుని స్తుతిస్తున్నాను. సాంకేతికంగా కొనసాగే ఒక ప్రేయర్ సేల్ వారు ఆడియో సాక్ష్యమును సేకరించుటను బట్టి వారిని అభినందిస్తూ కృతజ్ఞత తెల్పుకుంటున్నాను.

నా చెల్లి అరుణా ప్రసాద్ వెనిగండ్ల గారి సాక్ష్యము మీకు సుపరిచితము కదా! ఆమె అభ్యర్ధన మేరకు నేను నా అనుభవాలను మీతో పంచుకోగలను. నాకొక ఆలోచన కల్గింది. ఆయన కృప న్యాయము గూర్చి పాడెదను అన్న గాయకుడగుదావీదు మాటలు నాకు గొప్ప స్పూర్తినందించాయి.

దేవుని స్తుతించి, ఆరాధించి ఆయన చూపు ప్రేమకై ఎన్ని మాటలు చెప్పినా, ఎన్ని పాటలు పాడినా సరిపోదని నా నమ్మకము. ప్రార్ధన గుంపులోనున్న అనేకుల విశ్వాసము హామీతో పాటు గతంలో విశ్వాస వీరులు మనకు పునాదిగా నిలిచారు.

విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము. హెబ్రీ–11:6: దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన వున్నాడనియు తన్ను వెదుకు వారికి ఫలము దయ చేయువాడనియు నమ్మవలెను గదా–

దేవుడు చేసిన కార్యాలు ఎంచుకొని కృతజ్ఞత చూపువారెందరు? నా ఈ అనుభవాలన్నీ చదవరులు బాగా గ్రహించి ఆత్మీయ మేలు పొందాలని నా దీన ప్రార్ధన. మంచి విశ్వాసి, వక్త దైవజనురాలైన రూతు జర్మియ గారి బోధలన్నీ ఆణిముత్యాలుగా ఎందరో అందుకొని గొప్ప జ్ఞానాన్ని అందుకొనుటను బట్టి నేను ఆనందిస్తు నేను విన్న గొప్ప అద్భుత సాక్ష్యాలు, పాడు పాటలు, మాటలను బట్టి నేను కూడా దేవుని కృపాసత్యం గూర్చి తెలుపుటకు ఆశిస్తున్నాను. ఈ గొప్ప అవకాశమిచ్చిన విశ్వాసులకు నా నిండు కృతజ్ఞతలు. నాటి నుండి

విశ్వాసుల సాక్ష్యాలు అవిరామంగా కొనసాగుచునే ఉన్నాయి. నేను చాలా గొప్పగా ప్రభావితమైన అద్భుత సాక్షి మరెవరో కాదు, నన్ను అరుణను మా కన్నతల్లి నిజామాబాదులో నాన్నతో కలిసి టీచరు ఉద్యోగము చేసేవారు. లోపములేని రాజీపడని ఆదర్శవంతమైన ఉపాధ్యాయినిగా, గొప్ప తల్లిగా, రక్షించు నేర్పు గల భార్యగా, ఆత్మ జాలరిగా నిలిచారు.

నా తల్లిగారి పేరు లలిత గారు. నాకు, అరుణకు ప్రార్థన విలువను, అచంచల విశ్వాస జీవితాన్ని మాకు నేర్పారు. ఆమె ఒక మంచి పత్రికగా ఉండగా ఆమెను బాగా చదవగల్గి జీవిత విలువల్ని క్షుణ్ణంగా నేర్చుకొను ధన్యతను మేము పొందాము. అమ్మ గూర్చి అరుణ సాక్ష్యం ద్వారా ఆమె విశ్వాసాన్ని కలిగిన రీతిని బట్టి, అమ్మ గతంలో పాడిన పాటలు అర్థవంతమై మా రెండు జీవితాలకు గొప్ప స్ఫూర్తిని కలిగించాయి. ఆమెకు నాన్న గారితో వివాహమైన తరువాత నాన్న నిర్లక్ష్య వైఖరి, రక్షణ లేని దౌర్భాగ్య స్థితిలో ఆమె చూపిన ప్రేమ, ఓర్పు, బాల్యంలో మేము గమనించేవారము. చెక్కు చెదరని చిరునవ్వుతో శ్రావ్యంగా దేవునికి స్తుతి పాటలు పాడుతూ తన కర్తవ్యాన్ని నిర్వహించే నేర్పు, ఓర్పు మరవలేను.

దేవుడు అందంగా అల్లిన కృప అనే వలయాన్ని గ్రహిస్తూ, అది సరిహద్దులన్నీ విస్తరించిన రీతిని బట్టి నా చెల్లి అరుణ, నేను ఆమె విశ్వాస జీవితానికి ప్రత్యక్ష సాక్షులము. మా నాన్నగారు, స్నేహితుల ఇష్టాలకు అనుగుణంగా కాలయాపన చేస్తూ రాత్రికి ఇల్లు చేరేవారు. అమ్మ ఇంటి పని, స్కూలు టీచరు పని చేస్తూ, ఆర్థికంగా సహాయ పడాలని ప్రేవేటు చెప్పుటకు అమ్మ కాలాన్ని సద్వినియోగం చేసుకొనుట మేము నేర్చుకున్నాము. నా తల్లి ఏకాంతంగా మోకాళ్ళపై నిలిచి కన్నీటితో స్తుతించి ఆరాధించి ప్రార్థన చేయుట, మేమిద్దరమూ రోజూ గమనించి చాలా నేర్చుకొని నేటి మా కుటుంబ జీవితానికి అమ్మ ప్రార్థనాత్మను అనుకరిస్తూ విశ్వాసంతో విజేతలుగా ఇద్దరము నిలిచే భాగ్యము పొందాము.

నా తల్లి దేవుని ఆరాధించుట, ఆమె అనాధిగా పాడుట కళ్ళారా చూసి, నేర్చుకొని ప్రతి పాటను, ప్రతి పద్యాన్ని నేర్చుకున్నాను. నేను పాడి వినిపించగలను ఆ పాట పాడుతూ ప్రభుని ప్రేమలో పరవశంలో ఆనందించిన ఆమె ముఖంను మర్చిపోజాలను.

పాట:

ఆనందం – మహానందం నా ప్రియుని స్వరం మధురము
ముఖము మనోహరము, ప్రియుని ముఖము మనోహరము
నశియించిన పాపిని నాకు, శాశ్వతమైన కృప చూపి,
నా యేసుడెగా, రక్షించెనుగా నా ప్రభువును నే సేవింతునుగా
ఆనంద భరితుడనై నేను అతని నీడలో కూర్చుందున్, వాడబారను
ఏ నాటికి వరదుని పాడుచు నుండెదను

అమ్మ యవ్వన దశలో 22 సం॥ల వయస్సులో మా ఇద్దరితో ఒంటరిగా నిలిచి

రోజూ ఆలస్యంగా వచ్చే భర్తకై వీక్షించుచు నిబ్బరంగా నిలిచేది. నాకు ఆ రోజుల్లో అమ్మ మనస్సులో భాదలన్నీ అర్ధమయ్యేవి కాదు. అవన్నీ అతి చిన్న వయస్సులో ఉన్న మా ఇద్దరికీ ఎలా చెప్పగలదు? మేము గ్రహించలేమని అమ్మకు తెలుసు. అయితే ఆమె ధైర్యంగా నిలబడి చేదు అనుభవాలన్ని అస్తవ్యస్థంగా ఉన్న నాన్న ప్రవర్తన, ఆర్ధిక ఇబ్బందులన్నీ ఓర్పుతో ఆనందంగా భరించిందని సూటిగా చెప్పగలను.

"ఆనందించుడి మరలా చెప్పెదను ఆనందించుడి మీ సహసమును సకల జనులకు తెలియబడనీయుడి" పిలిప్పీ 4:4 ఈ వాక్యమును నెరవేర్చిన ధీరవనిత నాతల్లి. ఎన్నో చెప్పుకోలేని కలవరాలన్నీ గుండెల్లో పదిలంగా దాచుకొని ఆమె దేవునిని సదా ప్రార్ధిస్తూ మమ్ములను ప్రార్ధించమని కోరింది. నేడు అమెరికాలో సమర్ధవంతంగా విశ్వాస జీవితాన్ని కొనసాగించు తీరు ఆమె నేర్పిన విద్యయే.

క్రీస్తు యేసు నందు ఆయన మనకు చేసిన ఉపకారముల ద్వారా అత్యధికమైన తన కృపా మహాదైశ్వర్యమును రాబోవు యుగలములలో కనబరచును. ఎఫెస్సీ 2:6

ఈ వాక్యమును బట్టి విస్తరించిన కృప, ఉచిత కృప గమనిస్తే కృప ద్వారా దేవుడు ఎన్నుకొని పిలిచిన వారందరికీ చాలా ప్రోత్సాహన్నిస్తుంది. నాజీవితం బాల్యం చాలా ఆనందంగా, ఆత్మీయంగా గడిపి విద్యలో బి.యస్.సి.లో చేరగలిగాను. నా స్నేహితుల ప్రభావము, లోకేచ్ఛల కాంక్ష, యవ్వన జీవిత ప్రభావమును బట్టి కాలేజీకి వెళ్ళుటకు నిర్లక్ష్య భావం చూపేవాడిని. పరీక్ష సమయాల్లో మూడు రోజుల్లో చదువు ముగించే జ్ఞానముండేది. అమ్మ మాత్రము నేను చదివే సమయములో ఒక మూల కూర్చొని ప్రార్ధించుచూ కాలము గడిపి నాకు ధైర్యమునిచ్చేది.

అపోకా–1:8 పరిశుద్ధాత్మ మీ మీదకు వచ్చునప్పుడు మీరు శక్తిని పొందెదరు, భూదిగంతముల వరకు సాక్షులై యుండెదరన్న మాట ఆధారంగా మా జీవితాలు నేడు కొనసాగుటలో అమ్మ కన్నీటి ప్రార్ధన దాగి ఉంది. అమ్మ గతంలో నా చదువులో విజయమునకై ప్రార్ధించే తీరును బట్టి నేను పాఠాలన్నీ అవగాహన చేసికోగలిగే వాడిని. దేవుని స్పష్టమైన నడిపింపును స్పష్టంగా చూడగలిగాను. ప్రభువు అనేక కలలు, దర్శనాల ద్వారా మాట్లాడేవారు. ఆమె విజ్ఞానమైన నడిపింపునకు పరిశుద్ధాత్మయే సహాయకునిగా నిలిచి ప్రతి మాట తలంపులలో తగిన సమయోచిత జ్ఞానం అందించేవారని నాడు నేడు కూడా నేను నమ్మాను. అదే నేను, చెల్లి స్పష్టంగా నేర్చుకోగలిగాము. నా రక్షణ కొరకు అమ్మ బాగా ప్రార్ధించేవారు. నా తల్లికి సోదరుడు దైవజనులు సజ్జా బర్నబాస్ గుడివాడలో నేడు స్థిరపడ్డారు. అమ్మ పేర స్వచ్ఛంద సంస్థలు నిర్వహించబడు బాధ్యత ఆయన స్వీకరించారు. ఆయన విశ్వాసంతో ఎన్నో ఉజ్జీవ కూటాలు నిర్వహించి గొప్ప దైవ జనులను ప్రసంగీకులుగా ఆహ్వానించేవారు.

నేను 17 సం॥ల వయస్సు కలిగిన రోజులలో ప్రతి సంవత్సరము నిర్వహించే మహా సభలలో ఒక సారి దైవజనులు ఎ.జె. మాత్యూష్ గారి ప్రసంగాన్ని విన్నాను.

ఆయన క్రీస్తు రాజై యున్నారని రక్షణతో సిద్ధపడి నిరీక్షంచాలని చెప్పుచూ ఆ దేవుని ఉగ్రతను ప్రకటన గ్రంధ వాక్య భాగము ద్వారా బాగా వివరించారు. నా హృదయములో కలవరం చెలరేగింది. పశ్చాత్తాపంతో క్రీస్తుని క్షమాపణ కోరి రక్షణానుభవాన్ని పొందాను. చెప్పనా శక్యమైన ఆనందం పొందాను. నామట్టుకయితే ఉచిత రక్షణానుభవం ప్రభుని కృప గనుక పాప స్థితి నుండి దేవుడు తప్పించుట అద్భుత కృప అని నమ్ముతాను. నమ్మిన నేను నీటి బాప్తీస్మము తీసుకొన్నాను. యవ్వనంలో ఉన్న ఉద్రేకాల ఒత్తిడికి క్రీస్తు ప్రేమ నుండి కాస్త వెనుకబడుట సంభవించేది. అనగా చిన్న పాపాలతో నేను తప్పిపోయేవాడిని. ప్రభువు తన అపారమైన కృపతో కృంగిపోయిన వారిని లేపి ఉద్ధరించు ప్రేమమయుడు గనుక దర్శనముల ద్వారా హెచ్చరించి, సరియైన మార్గములో నడిపించేవారు.

ఒక దర్శనము చాలా సూటిగా నా బలహీనతలన్నీ తెలియజేసింది. అదేమనగా నా కాళ్ళు చాలా నొప్పిగా ఉండగా నా తల్లిదండ్రులు ఆస్పత్రిలో చేర్చారు. డాక్టర్లు క్షుణ్ణంగా పరీక్షించారు "బాబూ, నీ కాళ్ళు మోకాళ్ళ భాగములో చాలా పుచ్చిపోయి క్షీణించిపోయినందున, కేవలం ఎక్సర్‌సైజ్ చేసి దానిని సరి చేసికోవచ్చు. క్రమమైన అభ్యాసమే దీనికి మందు" అని డాక్టర్లు తెల్పుట దర్శనంలోనే చూడగలిగాను. సడిలిన మోకాళ్ళు బలపడాలి, శక్తిని పొందాలి అంటే కేవలము ప్రార్ధనా జీవితమనే అభ్యాసము రోజు క్రమముగా చేయాలని స్పష్టంగా అర్ధము చేసుకొన్నాను. నా ప్రార్ధనలే నా మోకాళ్ళ జీవితాన్ని సరిదిద్దుటకై ప్రభువు చూపిన దర్శనాలకు నిలబడ్డాను. ప్రార్ధనలేమి కూడా మహా పాపమని విశ్వాసికి ఊపిరి వంటిదని నమ్మి, క్రమంగా ప్రార్ధించుట కొనసాగించాను. నా తల్లి ప్రార్ధన ఫలితంగానే నేను డిగ్రీలో ప్రధమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాను. ఆ తరువాత పి.జి. కోర్సులో రెండవ లిస్టులో 23వ నెంబరుగా నా పేరు నమోదయింది.

ప్రభువు వాక్యం ద్వారా మాట్లాడారు హైదరాబాదు విశ్వవిద్యాలయంలో చేరాను. అమ్మ అవిరామంగా చేసే ప్రార్ధనలేమనగా నా ఇద్దరు బిడ్డలు అరుణ, భాను క్రీస్తుకు నమ్మకమైన సాక్షులుగా జీవించాలి. నా తల్లి ప్రార్ధనా ఫలితంగా ఆలస్యమైననూ ఓ స్త్రీ నీ భర్తను రక్షించుకొందువేమో అన్న వాక్యాధారంగా నాన్న రక్షణానుభవం అమ్మకు పరమానందాన్ని కల్గించింది. ఇద్దరు కలిసి ఎందరికో ఆత్మీయంగా సహాయపడ్డారు. వారిలో నా భార్య శాంతి, అరుణ భర్త ప్రసాద్ కూడా ఉన్నారు. అరుణ భర్త ప్రసాద్ మా ప్రాంతములో బాల్యము గడిపినవాడు. అమ్మ దగ్గర ప్రైవేటు చదివి క్రైస్తవ విశ్వాసాన్ని పదును పెట్టుకొన్న మంచి విశ్వాసి.

నేను, ప్రసాద్ చివరకు అమెరికా చేరాము. అరుణకు ప్రసాద్‌ను భర్తగా నిర్ణయించారు. అరుణ స్నేహితురాలగు శాంతి నిజానికి శాంత స్వభావిని అద్భుతంగా నాకు ప్రభువే సమకూర్చారు. అమ్మ ఉత్తరాల ద్వారా శాంతి ఆధ్యాత్మిక మెలకువలెన్నో నేర్చుకొన్నది. నేను పెండ్లి సంబంధం ఏ విలువలను చూడాలని ప్రయత్నించింది లేదు. ఆమె నా జీవితంలో

ప్రవేశించిన నాటి నుండి నేటి వరకు అద్భుతానుభవాలలో చాలా దీవెనలు పొందాను. యిసుకపై పునాది కాక యేసు అనే బండపై విశ్వాసాన్ని స్థిరపరిస్తే దేవునికి ఎంతైనా కృతజ్ఞత చెల్లించు ఆవశ్యకత ఉంది. మాకు ప్రధానం చేయించబడిన రోజు అమ్మ 67వ కీర్తన అందించింది.

దేవుడు మిమ్మును కరుణించి మిమ్మును ఆశీర్వదించునుగాక.
ఆయన తన ముఖ కాంతి మీ మీద ప్రకాశింపజేయునుగాక.
ప్రజలందరూ నిన్ను స్తుతించెదరుగాక.
దేవుడు మా దేవుడు మమ్మును ఆశీర్వదించును
దేవుడు మమ్మును దీవించును. కీర్తనలు 67:2,3,6

అమ్మ తన కాబోవు కోడలు శాంతిని కోరిన ఉత్తమమైన కోరిన ఏదనగా మా వివాహము ద్వారా అన్యజనులంతా, బంధువులంతా రక్షణ మార్గం తెలిసుకొని దేవుని వారసులు కావాలని కాంక్షించింది. ఆమె వ్రాసిన ఉత్తరము నా భార్య యిప్పటికీ చాలా జాగ్రత్తగా భద్రపర్చుకొని గౌరవిస్తూ ఆమె కోరిన రీతిగా నాకు ప్రేమతో అన్ని విషయాల్లో సహకరిస్తూ నమ్మకంగా జీవించుచున్నది.

అమ్మ చెప్పిన మాట ఏదనగా అందరూ యీ భూమి మీద రక్షణ మార్గంలోనే నడవాలి. మనకు ఉచితంగా యిచ్చిన రక్షణను బట్టి సాక్ష్యమివ్వాలి, పాటలు పాడి స్తుతించాలి, యేసుక్రీస్తు ద్వారా మన పాపపు సంకెళ్ళ నుండి లభించిన విడుదల, శాప విముక్తి గూర్చి "ఎవరూ పాడని గీతమును యేసును గూర్చి పాడుటకై హేతువు లేకయే ప్రేమించును.

యేసుకు నేనేమివ్వగలను హల్లెలూయ అని పాడెదను
ఆనందముతో సాగిదెను అని ప్రతి విశ్వాసి పలుకగల్గాలి
అందుకే మనలను అద్భుతంగా ఏర్పర్చుకున్నారు.

మా వంశము వారంతా హిందూ సాంప్రదాయములోనే ఉండేవారు. అమ్మ ముందుగా రక్షించబడుటను బట్టి మాకు విగ్రహారాధన చేయు అవకాశం పొందక ధన్యులమయ్యాము. "దావీదు చెప్పిన మాటలు నాకు చాలా ఇష్టము" పాపములో నుండి వచ్చాను, పాపములోనే జన్మించాను, ప్రభూ నన్ను ఆదుకో, శరణు వేడుకొనుటకు ఎవరూ నాకు లేరు, నీవేనా శరణుగా ఉన్నావు యిదే క్రీస్తులో నా భావం. క్రీస్తులోనే అన్ని ప్రశ్నలకు జవాబుంది అదే సువార్త సత్యము అది ప్రచురించి, స్తుతించుటకే మనలను ఏర్పరచుకొన్నారు.

అందువలన మనము సంప్రదించే హిందూ స్నేహితులతో మాట్లాడే మాటలలో యీ గొప్ప సత్యాన్ని వివరించాలి. సత్యము కోసం నమ్మకాన్ని నిలుపుకోవాడానికి శ్రమల నెదుర్కోవాలిగాని మేళ్ళ కోసం ఉద్యోగాలు మరెన్నో ఉపయోగాల కోసం విశ్వాసాన్ని కోల్పోరాదు. బైబిలులో ఆదికాండం నుండి ప్రకటన వరకు క్రీస్తు సహజ లక్షణాలు, లక్ష్యాలు,

విమోచన క్రియలను గూర్చి నిగూఢంగా దాగిన సత్యాలను గ్రహించాలి.

సామాన్యంగా క్రైస్తవులంతా పాడే పాటలలో మరణ పునరుత్థాన వివరణ క్రీస్తు ఆదర్శాలు, సందేశాలు సవివరంగా బైబిలులో వ్రాయబడ్డాయి. అవి మంచి ఆధ్యాత్మికతని, వేదాంత జ్ఞానానందించగలవు. మా జీవితాల్లో ప్రతి సంఘటనలలో జీవిత గమనములో నా నడకలో క్రీస్తు చేసిన జ్ఞానాన్ని మరచే వారము కాము. క్రీస్తు సిలువలో కార్చిన రక్తము, ఆయన త్యాగము, ఆవిలువ క్షమాభావం మరణము ఇవన్నీ ప్రతి చోట సాక్ష్యంగా వివరిస్తు ఆనందిస్తున్నాను.

అమెరికా జీవితంలో నన్ను, నా చెల్లి అరుణ కుటుంబాల్లో మంచి సంఘ సహవాసాల ద్వారా, దైవ జనుల సందేశాల ద్వారా ఆత్మీయంగా బలాన్ని పొందుకొని దేవుని ప్రేమలో మా ఉద్యోగ భారాలన్నీ ప్రభువుపై ఉంచి యేసువైపు చూచుచూ సాగిపోతున్నాము. అన్ని కాలంబుల అన్న ఆనందాన్నందిచే అర్థవంతైన పాటలో ఆదర్శముతో కూడిన క్రీస్తు ఔన్నత్యాన్ని గ్రహించి ఆనందించినాము.

"అన్ని కాలంబులాన్ను మెహోవా ని – న్నెన్నందరంబయో – కన్నా
తండ్రి = వన్నెకెక్కిన మోక్ష – వాసళి సన్నుతు – లున్నతమైయుండ – మున్నెనీకు

1. నిన్ను బ్రకటనసేయ – నిఖిల లోకములను – బన్నుగజేసిన – బలుడ
   వేవె = ఉన్న లోకంబుల – నుడుగక కరుణాసం – పన్నతతో నేలు –
   ప్రభుడ వీవె=అన్ని జీవుల నెఱిగి – యాహార మిచ్చును – నున్న సర్వ
   జ్ఞ–డవు నీవే=ఎన్న శక్యముగాక – ఉన్న లక్షణముల – సన్నుతించుటకు
   నె–జాలుదునా ॥నన్ని॥

2. పుట్టింప నీవంచు – బోషింప నీవంచు – గిట్టింప నీవంచు – గీర్తింతును
   వట్టి పనికి మాలి – నట్టి మానవుల చే–పట్టి రక్షింప బా – ధ్యండ వంచు
   దట్టమైన కృపను – దరిజేర్చ నాకిచ్చి – పట్టయి నిలచియుండు – ప్రభుడ
   వంచు=గట్టడచేగడ – ముట్టుదనుక నా – పట్టుకొలది నిన్ను –బ్రస్తు తింతు ॥నన్ని॥

3. కారుణ్యనిధి వీవు – కఠినాత్ముడను నేను – భూరి శుద్ధుడ వీవు – పాపి
   నేను = సార భాగ్యుడ వీవు – జగతిలో నాకన్న – దరిద్రుడే లేడు–
   తరచి చూడ=సార సద్గుణముల – సంపన్నుడవు నీవు – ఘోర దుర్గుణ
   సం–చారి, నేను=ఏరీతి స్తుతియింతు – నే రీతి సేవింతు – నెర మెన్నక
   బ్రోవ – నెర సమ్మతి ॥నన్ని॥

పాటలో అర్థంగా వింటే ఎంత గొప్ప వేదాంత సారాంశము దాగి ఉంటుంది. కారుణ్య నిధి నీవు అని పిలుస్తూ ప్రభు నా నేరాలు ఎన్నితే మన మెక్కడుంటాము? యేసు, రక్షణ నిచ్చేది

నీవే దేవా, మన పాపస్థితి అర్ధమైతే దేవుడు చాలా గొప్పవానిగా కనిపిస్తాడు. బైబిలు పఠిస్తూ ఆంధ్ర క్రైస్తవ కీర్తనల పుస్తకములోనివన్నీ తీరిగ్గా ధ్యానిస్తూ అర్ధము చేసికోగల్గితే చాలా మంచిది అనియు, ఆహ్లాదాన్నందమనియు ధృడంగా చెప్పగలను.

పురుషోత్తం చౌదరి గారి పాటలు బట్టి భానుమూర్తి గారి పాటలు హిందూ సాంప్రదాయం నుండి నిజదేవుని అన్వేషించి క్రీస్తును అంగీకరించిన దైవజనుల మనోభావాలు ఎంతో గొప్పగా పాటల రూపంలో వివరించారు. నేను ఆ పాటలు రోజూ పాడుకుంటూ ఆనందిస్తాను. జీవితంలో ఓర్పుతో కనిపెట్టి అద్భుతంగా పొందుకున్న 8 సం॥ల నిరీక్షణ ఫలితంగా సంతానం పొందగలిగాము. పెండ్లయిన తరువాత 8 సం॥లు సంతానము లేకపోవుట చాలా బాధాకరమైనను నా దేవుడు నాపట్ల దయకల్గి సంతానమిచ్చారు. దేవుడు మా దంపతులకు ముత్యాలవంటి ఆరోగ్యవంతమైన బిడ్డలనిచ్చి సంతోషపెట్టినారు.

గంతలో 1996 సం॥లో భారంతో ప్రార్ధించాము. డాక్టర్లను కూడా సంప్రదించాము. ఒకరోజు నేను ఆఫీసులో నిలబడగా శాంతి గర్భవతినని చేసిన ఫోన్ నన్ను పరమానంద భరితుడిని చేసింది.

1999 –2000 సం॥లలో బిడ్డను పొందాము. అమ్మ గతంలో మా కొరకు చేసిన ప్రార్ధనల ఫలితంగా ఉద్యోగంలో మంచి ప్రగతి సాధించగలిగాను. స్పెషల్ ఫేవర్ అనగా ప్రత్యేక గుర్తింపు అభిమానం పొందాను. ఉద్యోగంలో ఉండగా 27 సం॥ల వయస్సు గల నన్ను సలహా కోరేస్థాయికి నన్ను దీవించారు. వారి గౌరవము మర్యాదలు నన్ను దేవుని మరింత స్తుతించుటకై నేర్పించాయి.

నా చెల్లి అరుణ భర్త గారు ప్రసాద్ వెనిగండ్ల ఫార్మసీ కంపెనీ పనులు ఆరంభిస్తూ 2003లో న్యూయార్కు చేరాము. యెషయా 28:25

అతడు నేలను చదును చేసిన తరువాత నల్ల జీలకర్రను చల్లును తెల్లజీలకర్ర చల్లును. గోధుమలు వరసగా విత్తును. యవలను తానేర్పరచిన చేసులో చల్లును దాని అంచున మిరప మొలకలు వేయునుగదా?

మంచి గోధుమలు మొలకెత్తుట నల్ల జీలకర్ర మొలుచుట యివన్నీ ఆశ్చర్యకరమైన ఆలోచనలనిచ్చి శక్తితో సమర్ధతతో నడిపించే ఆలోచన కర్త, ఆశ్చర్యకరుడే మన రక్షకుడు.

అధిక జ్ఞాన వివేకములు బుద్ధి సంపదనిచ్చువాడు దేవుడే. ఆ రీతిగా మమ్మేలను నడిపించాడు. సంఘ పరిచర్యలలో ప్రత్యేక బాధ్యతలందించాడు. ఆత్మీయంగా అద్భుతంగా నడిపించేవాడు. 13 సం॥లుగా ఒకే సంఘ కాపరి దైవ సందేశాల ఫలితంగా ఆత్మ వర్ధిల్లింది. నన్ను షెప్పర్డ్ బోర్డులో సభ్యునిగా నన్ను నిలబెట్టారు. ఈ బాధ్యతలలో నేను మంచి సాక్ష్యమును కాపాడుకొనకపోతే నా జీవితం అర్ధవంతం కానరాదని నమ్మి భయముతో వణుకుతు రక్షణను కొనసాగించేవాడిని. గొప్ప ఓర్పు చూపించి క్రీస్తు చూపిన మజిలి చూపించవలసి వచ్చేది. నిరంతర ప్రార్ధనల ద్వారానే సాధించగలిగాను.

మంచిగా సాగే సంఘ పరిచర్యలలో సంఘ కాపరులిద్దరి మధ్య భయంకరమైన విబేధాలు ఆరంభమయ్యాయి. వీరిమధ్య నా పాత్ర ఏమి? నేనెట్లా ప్రవర్తించాలి?

నేననేక బాధ్యతగల సంఘ పెద్దగా నేను నిర్వహించు కర్తవ్యమేమని తీవ్రంగా ఆలోచించి, చివరకు రాత్రంతా నా భార్య శాంతితో సంప్రదించి, ప్రార్ధించి పర్సనాలిటీ కాంప్లెక్స్ సఖ్యత కోసం భారంతో విజ్ఞాపన చేసేవారము.

అందరి సమక్షములో నిరుత్సాహ స్థితికి చేరిన సభ్యుల సమక్షంలో యిద్దరము ప్రార్ధించాము. ఇక నేనే ఛైర్మన్‌గా నా విధులు నిర్వహించగలనని, పరిస్థితులన్నీ చక్కదిద్దు ప్రయత్నము చేయదలచానని నా నిర్ణయాన్ని తెలియజేశాను. నాకే ఆ పరిస్థితి సరిగా అర్ధంకాని స్థితిలో ప్రార్ధిస్తూ సోఫాలో నుండగా ప్రభువు నాతో దర్శనములో మాట్లాడారు. ఆ దర్శనములో నేను మొదటిగా చూసిన దేమనగా పెద్ద పర్వతము, దాని ఆరంభము కన్నా అంతము ఎంత దూరము ప్రయాణించి చేరవలెనో అర్ధమయింది. నేను ఎలా నా ప్రయాణాన్ని నిర్వహించాలో ఆలోచనలోనుండగా తెల్లని గడ్డమున్న వ్యక్తి నన్ను చేరి "నీవు దాటి వెళ్ళలా"? అని అడిగారు. ఔనని జవాబిచ్చాను "చివరి వరకు నీతోనే ఉంటాను అని" స్పష్టంగా తెలిపారు. వెంటనే నా భార్య శాంతితో చెప్పి, రండి, ప్రార్ధించుదామని తెల్పింది. ప్రతి సమస్య పరిష్కారానికి ప్రభువే తగిన జవాబు. అందుకే ప్రీతి గల మన యేసు  ఎంత గొప్ప మిత్రుడు మతి లేని దయచేత హత్తుకొని ప్రేమించాను. నేను, శాంతి సంఘ సమస్యలన్నీ ప్రార్ధించి దేవునికే అప్పగించాము. 2 సం॥లుగా పాస్టరు గారి అసిస్టెంటుగా నా వంతు కృషి ప్రార్ధనా పూర్వకంగా చేస్తూ ఆ సంఘన్ని నిలబెట్టారు.

సౌలు కుమారుడగు కుంటివాడైన మెఫిబోషెతును దావీదు తను జీవించి బల్లపై భోజనమునకు కూర్చొండబెట్టిన సందర్భములో "చచ్చిన కుక్కనైన నాపై దయ చూపుటకు నేను ఏపాటివాడను? నీ కృపను అద్భుతంగా విస్తరింపజేసి నీ నామ ఘనతకై నన్ను వాడుకో ప్రభూ అని నేను దీనంగా ప్రార్ధించాను. కేవలము ఏమాత్రంఅసమాధానంతో కాక నిర్మలమైన మనస్సులతో ఐక్యతలో నా దృక్పధములో ఏ సంఘమయినా అందరు విశ్వాసులైననూ సిలువ వేయబడిన యేసునే ప్రకటించాలి, సేవించాలి ప్రతి దినము ఆయన సిలువ నెత్తుకొని సవినయముగా క్రీస్తును వెంబడించాలి. క్రీస్తు సన్నిధి కోరి అనుభవించి తరించాలి, యివే నా జీవితాశయములుగా ఎంచుకొని, ప్రతి విశ్వాసి, అట్లె దృక్పధంతో జీవితాన్ని క్రీస్తువైపు చూచుచూ సాగిపోవాలి. మనము కావాలని కోరుకొని ఏది చేయలేము గాని దేవుని చిత్తానుసారములో జీవిస్తూ ప్రతి దినము ఆయన కృపకై ఆధారపడి జీవించాలి. నా కిష్టమైన పాటలన్నీ రోజూ పాడుకుంటూ ఎంతో శాంతిని ఆనందాన్ని పొందుతాను. పాటలు సందేశాలనిస్తాయి "తెరువుము  నీ హృదయ ద్వారము ధర్మ కర్మంబులు వస్త్రము నేడే కప్పుకున్న నీ పాపము కడిగి, నీతిగా శుద్ధి చేసే ఔషదము ఏదీ లేదు, ఒప్పుకొనుము నీ పాపమును అపరాధినంటూ వేడుకో క్రీస్తు తన రక్తమందు కడుగును అప్పుడు రక్షణ

పొందుదువు" ఈ రక్షణ సందేశాన్ని శ్రావ్య స్నేహితుల సమక్షములో పాడి క్రీస్తు మాత్రమే పాప క్షమాపణనిచ్చి మారు మనస్సునివ్వగలడని అమెరికాలో ఉద్యోగంలో సహా ధైర్యంగా సాక్ష్యమిచ్చు కృపను ప్రభువిస్తున్నారు. అందరికీ నా హెచ్చరిక ఒకటే సత్య దేవుని గూర్చి ఆయన కృపను గూర్చి నిత్యమూ ధ్యానిస్తూ, కీర్తించుచూ జీవిత గమనంలో క్రీస్తు కొరకు సాక్షిగా నిర్మలమైన జీవితాన్న కొనసాగించాలి. నా చెల్లి, నేను కుటుంబాలతో సహా అమ్మ నేర్పిన పాటలను క్రియా రూపంగా అవలంబిస్తూ దేవుడు ప్రసాదంగా యిచ్చిన నా భార్య శాంతి, అరుణ భర్త ప్రసాద్‌లతో గంపెడు సంతానంతో ఆదర్శంగా జీవించు భాగ్యాన్ని ఇచ్చిన దేవునికే నిండుగా స్తుతిస్తూ కృతజ్ఞత తెల్పుకుంటున్నాను. "ఇమ్మానుయేలు రక్తము యింపైనయుటగున్, ఓ పాపియందు ముగ్గను పాపంబు పోవును. నాకు ఆరు మంది సంతానం. నా చెల్లికి నలుగురు సంతానంతో దీవించిన రీతిని బట్టి వారిని క్రీస్తు ప్రేమలో పెంచు భాగ్యం ప్రభువిచ్చారు. ఈ సాక్ష్యము చదువరులందరికీ స్ఫూర్తిగా ఉండాలని నా నిరంతరం ప్రార్ధన. ఈ ఆడియో సాక్ష్యమునకు తెల్పుటకు ప్రోత్సహించిన విశ్వాసులందరికీ నా కృతజ్ఞతలు.

అమెరికాలో పుస్తకాల ద్వారా పరిచమైన గ్రేస్ విజయ ఆంటి 7 సం॥లుగా నా సాక్ష్యము అడిగిననూ అందించు అవకాశం రాలేదు. దేవుడిచ్చిన ఈ సమయంలో నా అనుభవ సాక్ష్యాన్ని మీకందించు కృపనిచ్చిన కృప గల దేవునికే వందనాలు.

మీరంతా ప్రభువు కొరకు సాక్షులుగా జీవించాలని సదా కీర్తించి ఆనందించాలని నా నిరంతర ప్రార్ధన.

**మా కొరకు ప్రార్ధించండి– ఆమెన్**

## ప్రభువు నామమునకే సదా మహిమ కలుగును గాక!



ప్రసాదుగారి కుమారుడు గ్రాడ్యుయేషన్ ఆనందంలో పాలుపొందిన
దైవజనులు బి.ఎస్. పాల్, శ్రీమతి రాణి దంపతులు



వెనిగళ్ళ ప్రసాదుగారి కుటుంబముతో దైవజనులు బి.ఎస్. పాల్, శ్రీమతి రాణి దంపతులు

# మహోన్నతుని ప్రేమించు విశ్వాసుల సజీవ సాక్ష్యములు

ప్రభువు నామములో ఈ ప్రత్యేక పుస్తకమును ముద్రించుటకు సదావకాశమిచ్చిన క్రీస్తుకే సదా మహిమ కలుగును గాక!

దేవుని అనుగ్రహాన్ని బట్టి రక్షించబడిన వారి సాక్ష్యాల ద్వారా దేవుని ప్రణాళిక ఒక్కొక్కరి జీవితాల్లో ఎలా నెరవేర్చబడిందో వారి పట్ల దేవుని ప్రేమ, కృపా, వాత్సల్యము ఆయన ప్రత్యక్షతలు పలు విధాలుగా వారి అనుభవాలను, జీవితంలో వారు ఎదుర్కొన్న ఎత్తు పల్లాలను ఎలా అధిగమించారో విశ్వాసముతో ప్రభువుతో నడిచిన జీవితాలను అచంచలమైన అనర్గళమైన వారి విశ్వాస యాత్రను అనేకుల శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, సామాజిక జీవితాల్లో అనేకులను మేలు పొందుటకుగాను, నేటి సమాజంలో శ్రేష్ఠ ఫలములతో నింపబడినవారుగా దేవుని మహిమార్థం సమాజంలో ఆదర్శ వంతులుగా అనేకులకు దీవెనకరంగా ఉండాలనే తపన, ఆలోచన కలిగి 70వ సంవత్సరములో కూడా మెరుగైన సాక్ష్యాలను వెలికి తీసి ముద్రించుతున్న వీరి యొక్క శ్రమ శ్లాఘనీయము. *"నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను" (ఫిలిప్పీ 4:13)* అనే వాక్యము వాక్యము ద్వారా నెరవేరింది. ప్రతికూల పరిస్థితులలో కూడా చేస్తున్న పరిచర్యను బట్టి దేవుని స్తుతిస్తున్నాము. ఆయురారోగ్యములతో శ్రేష్ఠ ఫలములతో నింపబడి ఈ తరమునకు దీవెనకరంగా ఉండాలని నిరంతరము వారిని, వారి కుటుంబాన్ని దీవించే దేవుని హస్తాలకు అప్పగిస్తూ దేవుని కృపను కోరుకుంటు న్నాను. పుస్తకముద్రణ కొరకు సహాయపడిన బి. మైఖేల్ దేవిడ్‌కి కృతజ్ఞతలు.

ప్రభువు దీవెనలు అందరికీ కలుగును గాక!



దైవజనులు బి.ఎస్. పాల్, శ్రీమతి రాణీ దంపతులు